



www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 10 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 51 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## జిల్లా ఎస్పీ ఎదుట 38మంది మావోయిస్టులు లొంగుబాటు





## మా నీళ్లు ఇక మాకే..

### సింధు జలాలపై ప్రధాని మోదీ వ్యాఖ్య

ఇప్పటి వరకు ఇతరులకు ఇచ్చిన మన నీళ్లు ఇకపై మనకేనని ప్రధాని మోదీ అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఏబీపీ మీడియా గ్రూప్ మంగళవారం నిర్వహించిన కాంక్లేవ్‌లో మాట్లాడారు.

వివరాలు 2 లో..

తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేపీసీ నేతలు మంగళవారం చర్చలు జరిపారు. ఈ చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా వేసినట్లు జేపీసీ నాయకులు ప్రకటించారు. కాగా, ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. నవీన్ మిట్టల్, లోకేశ్ కుమార్, కృష్ణ భాస్కర్‌తో కూడిన ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది.

హైదరాబాద్, (తెలంగాణ ఎక్స్ ప్రెస్)




# చర్చలు సఫలం..

- ఆర్టీసీ సమ్మె వాయిదా.. అంతవరకు వెళ్లనివ్వం..
- సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి పొన్నం హామీ
- కార్మిక సంఘాలను విభజించి, విడివిడిగా చర్చలు జరిపిన పొన్నం

2



# జమ్మూ కాల్పుల్లో తెలుగు జవాన్ మృతి



శ్రీనగర్ మే 9:

పహల్గాం ఉగ్రదాడుల అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పాక్ కేంద్రంగా పనిచేస్తున్న పలు తీవ్ర వాద స్థావరాలపై భారత్ మెరుపుదాడులు చేసింది. ఈ క్రమంలో రెండు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. దేశంలోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ సైన్యం దాడులు చేస్తోంది. దీన్ని భారత సైన్యం దీటుగా తిప్పికొడుతోంది. ఈ యుద్ధంలో ఇప్పటికే పలువురు సైనికులతో పాటు సామాన్యులు కూడా మరణించారు.

కాగా జమ్మూకాశ్మీర్‌లో పాకిస్థాన్ మూకలు జరిపిన కాల్పుల్లో తెలుగు జవాన్ వీరమరణం పొందినట్లు సమాచారం అందింది. మృతిచెందిన జవాన్ ను మురళీ నాయక్‌గా గుర్తించారు



## ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌పై సీఎం సమీక్ష !

హైదరాబాద్,
( తెలంగాణ ఎక్స్ ప్రెస్.)

తెలంగాణలో రాబోయే 50 సంవత్సరాల అవసరాలను తీర్చడానికితగినట్లుగా రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఇతర రోడ్లు, జంక్షన్లు వాటి మధ్య కనెక్టివిటీని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను సమీక్షించిన ముఖ్యమంత్రి,

మిగతా 2లో

## ఆపరేషన్ సిందూర్.. ఢిల్లీ, హైదరాబాద్‌ల్లో బాంబులంటూ ఫోన్లు.




ఢిల్లీ: పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీంతో భారతదేశం, పాకిస్తాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ, హైదరాబాద్‌లో బాంబులు పెట్టినట్లు ఫోన్లు చేసి కొంతమంది హెచ్చరించారు. దీంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. తాజాగా ఢిల్లీలోని ఓ స్టేడియం, హైదరాబాద్ విమానాశ్రయంలో బాంబులు పెట్టినట్లు కాల్స్ వచ్చాయి. ఢిల్లీ , డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (%ణణజూ%)కు బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో బాంబు డిస్పోజల్ స్క్వాడ్ (%దీణూ%), డాగ్ స్క్వాడ్ బృందాలు, ఢిల్లీ పోలీసు బృందాలు అరుణ్ జైట్లీ స్టేడియానికి చేరుకున్నాయి.

అది బూటకమని తేలిందని డీడీసీఏ కార్యదర్శి అశోక్ శర్మ తెలిపారు. తమకు డీడీసీఏ చిరునామాకు ఇమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు ఫోన్ వచ్చిందని అన్నారు. ఆ మెయిల్‌ను వెంటనే ఢిల్లీ పోలీసులకు పంపించామని తెలిపారు. ఢిల్లీ పోలీసు బాంబు స్క్వాడ్ వచ్చి మొత్తం స్టేడియాన్ని తనిఖీ చేసిందని వివరించారు. బాంబులను ఏం గుర్తించలేదని డీడీసీఏ కార్యదర్శి అశోక్ శర్మ తెలిపారు. ఈ విషయం తెలియడంతో వెంటనే స్క్వాడ్ బృందాలను స్టేడియానికి తరలించామని, ఆ ప్రదేశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశామని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి. స్టేడియంలో అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని అన్నారు. ఇంకా, స్టేడియం లోపల, చుట్టుపక్కల భద్రతను పెంచామని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి.

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు... హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు ఈ మెయిల్ రావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఏ క్షణమైన బాంబుతో ఎయిర్‌పోర్టు పేల్చివేస్తామని హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వానికి. చెప్పాలని.. తాము విశ్వసనీయమైన పాకిస్తాన్ స్లీపర్ సెల్స్ అంటూ ఆ ఫోన్‌లో పేర్కొన్నారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సీఐఎస్ఎఫ్ ఫిర్యాదు మేరకు రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టు ఔట్ పోస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

ఇండిగో విమానాలు రద్దు..కాగా.. భారత్–పాకిస్తాన్ ఉద్రిక్తతల మధ్య ఇండిగో విమానాలు రద్దు చేసింది. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో సున్నితమైన ప్రాంతాలకు వెళ్లే చాలా విమానాలను రద్దు చేస్తున్నట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రకటన విడుదల చేసింది. శ్రీనగర్, జమ్మూ, అమృత్‌సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల, బికనీర్, జోధ్‌పూర్, కిషన్‌గఢ్, రాజ్‌కోట్‌లకు తిరిగి వెళ్లే విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్‌లైన్స్ ప్రకటించింది.

# మిస్ వరల్డ్‌కు సర్వం సిద్ధం




నవభారత్, హైదరాబాద్, మే 9

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ పోటీలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం పూర్తి చేసింది. గచ్చిబౌలి స్టేడియం లో జరగనున్న మిస్ వరల్డ్%-%2025 పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుంచి ఇప్పటికే 109 దేశాలకు చెందిన పోటీదారులు, ప్రతినిధులు, ఆహ్వానితులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గురువారం రిహార్సల్స్ ఉత్సాహంగా జరిగాయి. అందాల భామలు స్టేజ్‌పై తమ నడకలతో, నవ్వులతో,



# ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌పై సీఎం సమీక్ష !

మొదటిపేజీ తరువాయి

పలు మార్పులను సూచించారు.రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర అంశాలపై రోడ్లు, భవనాలు శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి సమీక్షించారు.ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు సంబంధించి అటవీ ప్రాంతం, జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని సీఎం ఆదేశించారు. అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు.శాటిలైట్ టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఓఆర్‌ఆర్ నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకు అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్‌ఆర్‌ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్ నిర్మించాలని, ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా దాటేలా చూడాలని సీఎం అధికారులకు తెలిపారు. హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్, నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్‌ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలన్నారు. ఈ నూతన రహదారులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

# సరిహద్దు రాష్ట్రాలలోని తెలంగాణ వాసుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు!

భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్ని ఉద్రిక్తతలు, అంతర్జాతీయ సరిహద్దులో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరిహద్దు రాష్ట్రాలలో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ వాసులకు సకాలంలో సహాయం, సమాచారం, సేవలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. నిరంతరాయంగా సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేయనుంది. ఈ వివరాలను ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ్ ఉప్పల్ తెలిపారు.

ల్యాండ్‌లైన్ నంబర్: 011-23380556
వందన, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ అండ్ లైజన్ హెడ్ %- 9871999044
%హైదర్ అలీ నక్వీ, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు %- 9971387500
%జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ %- 9643723157
%సిహెచ్. చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ %- 9949351270



# ఇండియన్ ఆర్మీ అమ్ములపొదిలో బ్రహ్మాస్త్రం.. పాకిస్తాన్‌కు కాళరాత్రే

మన దేశీయ ఆయుధాలతో పాకిస్తాన్‌కి బొమ్మ కనపడ్డం మొదలైంది. ఫుల్‌స్కేల్ యుద్ధం మొదలవకముందే పాకిస్తాన్ చేతులెత్తేసే స్థాయికి తీసుకొచ్చిన ఘనత మాత్రం మన ఆకాశ్ మిస్సైల్‌దే. ఎస్%ా% స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఆకాశ్ క్షిపణి వ్యవస్థ.. పాక్ దాడులను సమర్ధంగా తిప్పికొడుతోంది. భారత లక్ష్యాలపై పాక్ చేసే కుయుక్తులను భగ్నం చేయడంలో వార్ జోన్‌లో కీలకపాత్ర పోషిస్తోంది ఆకాశ్ మిస్సైల్. ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే వాయు రక్షణ క్షిపణి వ్యవస్థతో పాకిస్తాన్ దాడులను విజయవంతంగా నిరోధిస్తోంది మన ఆర్మీ. పాకిస్తాన్ సరిహద్దు పొడవునా ఆకాశ్ క్షిపణులను మోహరించింది.

స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన ఆకాశ్ క్షిపణి వ్యవస్థ భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో మైలురాయిగా నిలుస్తోంది. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాకిస్తాన్ ప్రయోగిస్తున్న డ్రోన్లు, ఫైటర్ జెట్లని కూల్చేస్తోంది మన ఆకాశ్ క్షిపణి. డీఆర్‌డీవో స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన క్షిపణి కీలక సమయంలో తన తడాఖా చూపిస్తోంది. భూమి మీద నుంచి నేరుగా లక్ష్యాలను ఛేదించడమే కాదు.. ఏకకాలంలో మల్టిపుల్ లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం ఆకాశ్ మిస్సైల్ స్పెషాలిటీ.

పాక్ దాడిని ముందే పసిగట్టిన భద్రతా బలగాలు సరిహద్దుల్లో ఆకాశ్ మిస్సైల్స్‌ని మోహరించాయి. రియల్ టైమ్ దాడులను వెంటనే గుర్తించి ప్రత్యర్థి ఎత్తులను ఆకాశ్ మిస్సైల్ సమర్థంగా తిప్పికొట్టింది. నియంత్రణ రేఖ పొడవునా డ్రోన్లు, మిస్సైళ్లతో పాకిస్తాన్ సాగించిన దాడిని తిప్పికొట్టడంలో ఆకాశ్ క్షిపణులదే కీలకపాత్ర. 25 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు ఈ మిడిల్ రేంజ్ మిస్సైల్. డ్రోన్ అటాక్‌ని నిర్వీర్యం చేయడంలో ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ వందశాతం స్ట్రైక్ రేట్ అందుకుంటోంది మన ఆర్మీ.



# మిస్ వరల్డ్‌కు సర్వం సిద్ధం

ఆకర్షణీయ కాస్ట్యూమ్స్‌తో అందంగా కనిపించారు. వారి ప్రతిభకు తగిన కార్యక్రమాలను ఎంపిక చేసుకొని ప్రాక్టీస్ చేశారు.

అందరినీ ఆకట్టుకునేలా ప్రారంభ వేడుకలు..

మిస్ వరల్డ్ ప్రారంభ వేడుకలు భారతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక మేలవింపుగా అందరినీ ఆకట్టుకునేలా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. వీవీఐపీ బ్లాకులు, మీడియా గ్యాలరీ, భద్రత, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. భద్రతను పటిష్టంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన పోటీదారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. మరికొంత మంది రెండు రోజుల్లో వస్తారని మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు. మిస్ వరల్డ్ సంస్థ నుంచి 28 మంది నిర్వహణా ప్రతినిధులు, 17 మంది సహాయకులు వచ్చారు.

కాగా హైదరాబాద్ నగర సాంస్కృతిక వైభవాన్ని, వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసే లక్ష్యంతో మిస్ వరల్డ్ పోటీదారులతో మే 13న చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్‌ను నిర్వహించనున్నారు. చార్మినార్‌కు పశ్చిమ భాగంలో విస్తరించిన లాడ్‌బజార్‌లో సంప్రదాయ లక్కగాజులు ఇతర కళాత్మక వస్తు సామగ్రిని ఉత్పత్తి చేసి విక్రయించే స్థానిక కళాకారులతో మిస్ వరల్డ్ పోటీదారులు సంభాషించనున్నారు. ఈ హెరిటేజ్ వాక్ కార్యక్రమం సుమారు 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఈ సందర్భంగా చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్‌గా ప్రమోట్ చేయనున్నారు. కాగా, ప్రకృతి, పర్యావరణ పరంగా అన్ని హంగులు ఉన్న తెలంగాణను పర్యాటక రంగంలో ముందు వరుసలో నిలిపే లక్ష్యంతో 'తెలంగాణ– జరూర్ ఆనా..' నినాదాన్ని విస్తృత స్థాయిలో ప్రపంచవ్యాప్తం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో పర్యాటకరంగం పెరగటం, పెట్టుబడుల సాధన, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశిస్తోంది. మే 31 వరకు కొనసాగే మిస్‌వరల్డ్ కార్యక్రమాల్లో సాధారణ ప్రజలను కూడా పరిమిత సంఖ్యలో భాగస్వామ్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. టూరిజం వెబ్‌సైట్‌లో రిజిస్టర్ (%ష్ట్రజూం:7/శీబతీఱంవ్.వశ్రీఖఅస్త్రుఱఖ.స్త్రశీజ.ఱఅ/వజవత్ ంఱఅస్త్రశ్రీవ/ఎఱంంషశీతీశ్రీసవజవత్%) చేసుకున్న వారికి ఐదు కేంద్రాల్లో వేయి మంది చొప్పున మొత్తం ఐదువేల మందికి మిస్ వరల్డ్ పోటీలను వీక్షించే అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది.

కట్టుదిట్టమైన భద్రత

మిస్ వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సైబరాబాద్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ తెలిపారు. గురువారం ఆయన 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీదారులు బస చేస్తున్న హొటళ్ల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఎక్కువ మంది బస చేస్తున్న ట్రిడెంట్ హొటల్ వద్ద నాలుగంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీవీఐపీ కేటగిరీని బట్టి వారు బస చేస్తున్న పరిసరాలను గ్రీన్‌జోన్, రెడ్ జోన్‌గా విభజించామని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీలకు వివిధ దేశాలకు చెందిన అతిథులతో పాటు, దేశంలో సినీ ఇండస్ట్రీకి చెందిన పలువురు సెలబ్రెటీలు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ట్రాఫిక్ మళ్లింపులు ఉండవని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

# జమ్మూ కాల్పుల్లో తెలుగు జవాన్ మృతి

మురళీది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా కల్లి తండా అని తెలుస్తోంది. రేపు మురళీనాయక్ మృతదేహాన్ని స్వస్థలానికి తరలించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

కాగా మురళీ నాయక్ స్వస్థలం సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన కల్లి తండా అయినప్పటికీ సోమందేపల్లి మండలం నాగినాయని చెర్వుతాండాలో పెరిగాడు. సోమందేపల్లిలోని విజ్ఞాన్ పాఠశాలలో చదివినట్లు స్థానికులు తెలిపారు. జవాన్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మురళీనాయక్ మరణవార్త తెలిసిన స్థానికులు వీధుల్లో ఆయన ఫోటో పెట్టి నివాళులు అర్పిస్తున్నారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినదాలు చేస్తున్నారు.

కాగా మురళినాయక్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. "దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.' అంటూ ట్వీట్ చేశారు.



# మా నీళ్లు ఇక మాకే

న్యూఢిల్లీ, మే 6:

ఇప్పటి వరకు ఇతరులకు ఇచ్చిన మన నీళ్లు ఇకపై మనకేనని ప్రధాని మోదీ అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఏబీపీ మీడియా గ్రూప్ మంగళవారం నిర్వహించిన కాంక్లేవ్‌లో మాట్లాడుతూ.. ఈమేరకు వ్యాఖ్యానించారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉన్న సింధు నది జలాల ఒప్పందాన్ని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే పొరుగు దేశం పేరు ఎత్తలేదు. "ఇక భారత జలాలు భారత్ కోసమే ప్రవహిస్తాయి... నిల్వ ఉంటాయి.. దేశ ప్రయోజనాలకే వినియోగమవుతాయి..." అని ప్రధాని మోదీ కాంక్లేవ్‌లో పేర్కొన్నారు. తద్వారా సింధు నది జలాల విషయంలో భారత్ అనుసరించనున్న వైఖరిని స్పష్టం చేశారు.

# చర్చలు సఫలం..

హైదరాబాద్, మే 6

రెండ్రోజుల నుంచి ఆర్టీసీ కార్మిక సంఘాలను గ్రూపులవారీగా విభజించి.. చర్చలు జరిపిన ప్రభుత్వం సమ్మెను వాయిదా వేయించడంలో సఫలమైంది. కార్మిక సంఘాల్లో ఐక్యత లోపించడం ప్రధాన కారణమైతే.. దానిని అదునుగా చేసుకొని, ప్రభుత్వానికి అనుకూలమైన సంఘాలతో చర్చలు మొదలుపెట్టి.. విడతలవారీగా ఆయా సంఘాలతో చర్చించి.. మంగళవారం సమ్మె నోటీసులు ఇచ్చిన కార్మిక సంఘాలను కూడా సమ్మె వాయిదాకు ఒప్పించింది. ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ నేతలను సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడించారు. ప్రభుత్వ హామీలకు కార్మిక జేఏసీ అంగీకారంతో సమ్మె వాయిదా పడినట్లు ప్రభుత్వవర్గాలు, ఆర్టీసీ కార్మిక సంఘాలు ప్రకటించాయి.

**క్రమశిక్షణ చర్యలు లేకుండా చేస్తాం..**

చర్చల సందర్భంగా ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి, యూనియన్లకు ఎన్నికలు నిర్వహించాలని మంత్రిని జేఏసీ కోరింది. ఆర్టీసీని విలీనం చేయాలని కోరగా.. ఈ రెండు ప్రధాన సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. యూనియన్లను అనుమతిస్తామని హామీ ఇచ్చారు.

**సింగరేణి కార్మికుల్లా రెగ్యులర్ టైమ్ స్కేల్..**

బ్రెడ్ విన్నర్ సీమ్‌లో అపాయింట్ చేసే ఉద్యోగులను కన్సాలిడేటెడ్ పే విధానంలో రిక్రూట్ చేస్తున్నారని జేఏసీ నాయకత్వం మంత్రి దృష్టికి తీసుకువెళ్లింది. దీనిపై మంత్రి స్పందిస్తూ సింగరేణి కాలరీస్‌లో లాగా కార్మికులకు రెగ్యులర్ టైమ్ సేల్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యుత్ బస్సులను ఆర్టీసీకి సబ్సిడీపై నేరుగా ఇవ్వాలని కేంద్రప్రభుత్వానికి ఒక నోట్ పంపినట్లుగా మంత్రి తెలిపారు. ఆర్టీసీ అన్ని క్యాటగిరీల్లో ఖాళీల భర్తీకి ప్రభుత్వం సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు.

**సమ్మె వాయిదా వేసినందుకు కృతజ్ఞతలు**


సమ్మెను వాయిదా వేసుకోవాలని మంత్రి కోరారు. మంత్రి, ముఖ్యమంత్రిపై నమ్మకముంచి సమ్మెను వాయిదా వేసుకుంటున్నట్లు జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కో చైర్మన్ కే హనుమంతు ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం థామస్‌రెడ్డి, కన్వీనర్ ఎండీ మౌలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేశ్, బీ యాదగిరి తెలియజేశారు. సమస్యలు పరిషరించకపోతే మళ్లీ సమ్మెకు వెళ్తామని జేఏసీ స్పష్టం చేసింది. ఎమ్మెల్యేలు కూనంనేని, మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాంలకు మంత్రి పొన్నం, జేఏసీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ చర్చల్లో ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు బాబు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ అప్పారావు, టీఎంయూ అధ్యక్షుడు ఏఆర్ రెడ్డి, టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు డీవీకే రావు, వరింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జీపీఆర్ రెడ్డి, ఎన్ఎంయూ నాయకులు వీ బాబు, బీకేయూ నాయకులు ఏ రాములు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరిగితే.. జీడీపీలో 2శాతం ఖర్చు తగ్గుతుంది..

ఆది నుండి బీజేపీది వన్ నేషన్ వన్ ఎలక్షన్ నినాదమే.
కాంగ్రెస్ ఉగ్రవాదులకు వంతపాడుతుంది..
దేశ ప్రజలు లెఫ్ట్ పార్టీలకు మంగళం పాడాయి.
రైట్‌వేలో నడుస్తున్నది ఒక బీజేపి మాత్రమే
అహింసో ధర్మా అనే సిద్ధాంతం భారతీది.
కానీ ఎదుటివారు హింసకు ప్రేరేపిస్తే యుద్ధం తథ్యం..
మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్‌రావు
ఖమ్మంలో ఒకదేశం-ఒక ఎన్నికపై అవగాహన సదస్సు..






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 9( అక్షరంన్యూస్)

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరిగితే
దేశ జీడీపీలో 2శాతం మేర ఖర్చు తగ్గుతుందని, తద్వారా దేశ ప్రజల సంక్షేమానికి, ఆకలి తీర్చడానికి అవకాశం దక్కుతుందని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఖమ్మం జిల్లాలోని హొటల్ కోణార్క్‌లో వన్ నేషన్%-%వన్ ఎలక్షన్ అనే అంశంపై భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఆద్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు రఘునందన్ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ మీద ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదమని, ఒకేసారి ఎన్నికలు జరిగే ప్రభుత్వం కూలిపోతే ఎలా అని కొందరు.. గెలిచిన వారు చనిపోతే ఎలా అని మరికొందరు ప్రశ్నిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు తప్ప అందులో వాస్తవం ఎంత అనేది ప్రజలు గుర్తించాలని కోరారు. నియంతృత్వ శైలితో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అహింసను ప్రేరేపిస్తూ పబ్బం గడుపుతుందని, లెఫ్ట్ పార్టీలకు దేశ ప్రజలు ఇప్పటికే మంగళం పాడారని, తెలంగాణ వ్యాప్తంగా ఒక సీటుకి పరిమితం చేసి కమ్యూనిస్టులను లెఫ్ట్ చేశారని ఎద్దేవా చేశారు. ఇక రైట్‌వేలో ముందుకు పోతున్నది ఒక భారతీయ జనతా పార్టీ మాత్రమేనని, రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా బిజెపి జెండా రెపరెపలాడటం ఖాయమని జోస్యం చెప్పారు. ఇక మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్‌తో పాటు భారత ప్రభుత్వానికి మద్ధతు ఇస్తున్నామని ప్రగల్భాలు పలికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని మదర్సాల్లో తలదాచుకున్న పాక్ మద్ధతుదారులను, పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుండి అక్రమంగా తెలంగాణలో నివసిస్తున్న వారిని రాష్ట్ర పొలిమేరలు దాటించినప్పుడు మాత్రమే దేశానికి మద్ధతు ఇచ్చినవారవుతారని పేర్కొన్నారు. దేశంలో ఉగ్రవాదం పెల్లుబుకుతోందని, అహింసో పరమో ధర్మ అనే నినాదాన్ని ఒంటపట్టించుకున్న దేశ ప్రభుత్వం పొరుగు దేశాలు హింసకు ప్రేరేపిస్తే చూస్తూ ఊర్కోబోవని, మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనమన్నారు. పహల్గాంలో పురుషుల బట్టలు తొలగించి నిర్ధారించుకొని మరీ మారణ హోమాన్ని సృష్టించిన ఉగ్రవాదులు, మహిళల సిందూరాన్ని తుడిచామని సంతోషించారని, దానికి ప్రతీకారంగా ఇద్దరు మహిళా అధికారుల నేతృత్వంలో ఆపరేషన్ సిందూర్‌ను ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలపై తిరుగుబావుట ఎగురవేసి దేశ సత్తా చాటిన ఆర్మీకి అభినందనలు తెలిపారు. మీడియా సమావేశంలో నాయకులు దేవకి వాసుదేవరావు, సన్నే ఉదయ ప్రతాప్, దొంగల సత్యనారాయణ, పుల్లారావు యాదవ్, తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, డాక్టర్ శీలం పాపారావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరావు, నున్న రవికుమార్, పెరుమాళ్ళపల్లి విజయరాజు, మందా సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారెంటీలు వంద రోజులు అని డైలాగులు...కొట్టిన కాంగ్రెస్ నాయకులు..

మాజీ మంత్రి కేటీఆర్
కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల గురించి ప్రశ్నిస్తూనే ఉంటాం..
భద్రాచలంలో ఎమ్మెల్యే ఎన్నికకు ఉపఎన్నిక... తప్పదని గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి... కేటీఆర్
మిట్టపల్లిలో రాయల వెంకట శేషగిరిరావు
కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కేటీఆర్ ..











ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 9 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ : రాష్ట్రంలో ఎన్టీ రామారావు నుండి ఇప్పటి వరకు ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాను గాని రేవంత్ రెడ్డి లాంటి దివాలాకోరు ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదని, ఢిల్లీ వెళ్తే దొంగల్లా చూస్తున్నారని సీఎం మాట్లాడుతున్నారని దొంగలను దొంగల్లా చూడకపోతే ఎలా చూస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.
శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పరిధిలోని మిట్టపల్లిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు కాంస్య విగ్రహాన్ని కేటీఆర్ చేతుల మీదగా ఆవిష్కరించారు. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలు విని ప్రజల మోసపోయారని, దీని ఫలితం ఐదేండ్లు భరించాల్సిందేనని చెప్పారు. ఖమ్మం జిల్లా ప్రజలు మార్పు మార్పు అని కాంగ్రెస్ కు ఓట్లు గుద్దారని మార్పు ఎలా ఉందని అక్కడికి వచ్చిన ప్రజలను అడిగారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు పదేండ్లు కాలుకు బలపం కట్టుకొని రైతాంగం, నిరుపేదలకు, నిరుద్యోగుల కోసం కష్టపడ్డారని గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు భట్టి విక్రమార్క ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి బాండ్ పేపర్ రాసి దేవుని గుడిలో పెట్టి ఎన్నికల్లో గెలిచిన బట్టి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ధాన్యం కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు సీతారామ ప్రాజెక్ట్ కడితే కాంగ్రెస్ ప్రభుత్వం లోని మంత్రులు ఆ నీళ్లను నెత్తిన చల్లుకున్నారే తప్ప చుక్కనీరు అందించలేదని విమర్శించారు.
ఆరు గ్యారెంటీలు వంద రోజులు అని డైలాగులు కొట్టిన కాంగ్రెస్ నాయకులను, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల గురించి ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. భద్రాచలంలో ఎమ్మెల్యే ఎన్నికకు ఉపఎన్నిక తప్పదని గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని అన్నారు అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎప్పటికీ తెలంగాణ ప్రజలకు గులాబీ పార్టీని అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో
మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్,కొండబాల కోటేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, రాయల శేషగిరిరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖండేబాల్లూర్ లో ఆదివారం రోజున మైబూబ్ సుభాని సంధాల్



**మద్నూర్ /మే 09 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం ఖండేబాల్లూర్ గ్రామంలో మైబూబ్ సుభాని సందల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మనోహర్ బాబా తెలిపారు. ఆదివారం రోజున మైబూబ్ సుభాని నూతన దర్గా ప్రారంభోత్సవం సందర్భంగా సందల్, ఖవ్వాలి, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మైబూబ్ సుభాని నూతన దర్గా బస్వాపూర్ శివారు లోని మనోహర్ బాబా వ్యవసాయా భూమిలో దర్గా ప్రారంభోత్సవం నిర్వహించడం జరుగుతుంది. భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తేది 11 ఆదివారం రోజున ఇంటి నుండి సందల్ వెళ్లడం జరుగుతుందని తెలిపారు. భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని మైబూబ్ సుభాని యొక్క ఆశీర్వాదలు ఎల్లవేళ ఉండే విధంగా భక్తులు తమ భక్తిని చాటుకోవడం జరుగుతుంది.

## టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా కు ముత్యాలమ్మ, కోదండరాముని, బొడ్రాయి ప్రతిష్టకు ఆహ్వానం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 9 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి: ములకలపల్లి మండలంలోని నర్సాపురం గ్రామం లో ముత్యాలమ్మ, కోదండరాముని మరియు బొడ్రాయి ప్రతిష్ట చేయాలనీ సంకల్పించి, ప్రతిష్ట కు రావల్సిందిగా టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు కి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## నరుకుళ్ళ సత్యనారాయణ కుమారుని రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 9 (అక్షరంన్యూస్)**
తిరువూరు: పట్టణంలోని ఏజిఎస్ కన్వెన్షన్ లో జరిగినటువంటి నరుకుళ్ళ సత్యనారాయణ - కస్తూరి దంపతుల కుమారుని రిసెప్షన్ వేడుకలో పాల్గొని వధువు, వరులను టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా

## పిన్నబోయిన వారి వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న... టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 9 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి: తుంబురు గ్రామం లో జరిగిన పిన్నబోయిన వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి దంపతుల కుమారుని వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని వధువు, వరులను టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వాఅభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 9 (అక్షరంన్యూస్)
సత్తుపల్లి: తుంబూరు గ్రామంలో జరిగినటువంటి శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి, పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు . అనంతరం ఆలయ కమిటీ సభ్యులు టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా గారినిలి సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు,
కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# జిల్లాలోని ప్రభుత్వరంగ, ప్రైవేట్ పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలి



## భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధవాతావరణ నేపథ్యంలో జిల్లాలోని పరిశ్రమలు, కంపెనీల భద్రతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం మే 09 (అక్షరం న్యూస్)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమల భద్రతాధికారులతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో పరిశ్రమల యాజమాన్యాలు భద్రతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అశ్వాపురం భారజల ఉత్పత్తి కేంద్రం,సారపాక ఐటీసీ, కేటిపిఎస్, బిటిపిఎస్, నవ లిమిటెడ్ కంపెనీల భద్రతాధికారులు సంబంధిత పోలీసు అధికారులతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమలు, కంపెనీలలో ప్రస్తుత భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న నియమ



నిబంధనలను పాటిస్తూ దానికనుగుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అలారం సిస్టమ్ విధానాన్ని తమ కంపెనీల ఉద్యోగులకు, వారి కుటుంబాలకు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి అర్థమయ్యే విధంగా ప్రాక్టీస్ చేయాలని తెలిపారు. తమ ప్రాంతాల్లోని ప్రతి ప్రదేశంలో సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల, కంపెనీల ప్రధాన ప్రవేశ ద్వారాల వద్ద ఇతర వ్యక్తులు లోనికి ప్రవేశించకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా దొంగతనాలు జరగకుండా తమ వంతు నిఘా ఏర్పాటు చేసుకుని పోలీస్ వారికి సహకరించాలని కోరారు. తమ తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.నిషేదిత మావోయిస్టుల కార్యకలాపాల పట్ల కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలోని పరిశ్రమలు, కంపెనీల వద్ద గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు. అత్యవసర సమయంలో ప్రజలు పాటించాల్సిన విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు.

ఈ సమావేశంలో భారజల కేంద్రం కమాండెంట్ అమిత్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐలు వెంకటేశ్వర్లు,అశోక్ రెడ్డి, ఐటీసీ సెక్యూరిటీ ఆఫీసర్ మనీష్ శర్మ, కేటిపిఎస్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, బిటిపిఎస్ అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రూ. 41 లక్షల గంజాయి పట్టివేత.

**75 కేజీల గంజాయి తో పాటు కారు స్వాధీనం**



**భద్రాచలం మే 09 (అక్షరం న్యూస్)**

గంజాయి డ్రగ్స్ నియంత్రణ లో భాగంగా ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. భద్రాచలం ప్రాంతంలోని గోదావరి ఇసుక ర్యాంప్ సమీపంలో అనుమానంగా వెళుతున్నటువంటి కారును తనిఖీలు నిర్వహించగా అందులో 75 కేజీల గంజాయి పట్టుబడినట్లు ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ రమేష్ తెలిపారు. ఒరిస్సా నుంచి రాజస్థాన్ కు అక్రమంగా తరలిపోతున్న ఈ గంజాయిని శుక్రవారం ఎన్ ఫోర్స్ మెంట్ టీం దాడి చేసి పట్టుకున్నారు. గంజాయి, కారుతో కలిపి రూ. 41 లక్ష విలువ ఉంటుందని అంచనా వేశారు. గంజాయి ని పట్టుకున్న కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

గంజాయిని తీసుకు వెళుతున్నటువంటి రాజస్థాన్ కు చెందిన అనిల్ కుమార్ శర్మ ముఖేష్ కుమార్ దేవ్ లను అరెస్ట్ చేశారు. పాల్వంచకు చెందిన దుర్గాప్రసాద్ గంజాయి సరఫరా చేశాడని నిందితులు విచారణలో వెల్లడించారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్, ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేశారు. గంజాయి పట్టుకున్న టీం లో తిరుపతి ఏవీఎస్, రమేష్ ఈఐ, 3. కరీం హెచ్సి, బాలు హెచ్సి, సుధీర్ ఈసి, 6. హరీష్ ఈసి, విజయ్ ఈసి, 8. హనుమంతు లు ఉన్నారు. ఈ డ్రైవ్ లో భాగంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్ లు గంజాయిని పట్టుకున్న ఎన్ ఫోర్స్ మెంట్ టీం ను అభినందించారు.

# జిల్లా ఎస్పీ ఎదుట 38మంది మావోయిస్టులు లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం మే 09 (అక్షరం న్యూస్)**



నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు శుక్రవారం జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు సిఆర్ పిఎఫ్ 81, 141 బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పోలీసు శాఖ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి నిర్మలమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 38 , పార్టీ సభ్యులు-02, మిలీషియా సభ్యులు -16, వీసిఎంఎస్ -07, %ఖూామీీ వీవఎఎవతీం% కేఏఎంఎస్ సభ్యులు -06, సీఎన్ఎం-03, జిఎంఆర్ డిఎస్-04, తెలంగాణ ప్రభుత్వం మరియు తెలంగాణ పోలీసు శాఖ లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ క్యాడర్లలో ఉన్నవారు తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుందని, లొంగిపోయిన అనంతరం వారికి చెందాల్సిన ప్రతిఫలాలను కూడా తక్షణమే అందేలా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయాన్ని గ్రహించి ఇక్కడ లొంగిపోవడం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం అందించే సౌకర్యాలను పొందుతూ తమ కుటుంబ సభ్యులతో కలిసి లొంగిపోయిన వారు ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారు. ఈ సంవత్సరం జనవరి-2025 నుండి ఇప్పటివరకు నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేసిన 265 మంది మావోయిస్టుసభ్యులు వివిద హెూదాలలో, డివిసిఎం-01, ఏసిఎంఎస్-11,పిఎంఎస్-29, మిలీషియా సభ్యులు-92, ఆర్ పిసి కమిటీ సభ్యులు-33, డిఏకేఎంఎస్/కేఎంఎస్ఎస్-47, సిఎన్ఎం సభ్యులు-30, జిఎంఆర్ డిఎస్-22 గత కొంతకాలంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ, ఆదివాసీ ప్రజలలో ఆదరణ,నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందుపాతరలను అమర్చుతూ. వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యలతో ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది అమాయక ఆదివాసిలను పోలీసు ఇన్ఫార్మర్ల పేరుతో అతికిరాతకంగా చంపడం మరియు హింసించడం జరుగుతున్నది.మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సభ్యులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోటు వారి కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని కొత్తగూడెం పోలీసు తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం. లొంగిపోవాలనుకునే మావోయిస్టు సభ్యులు తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్ లో గాని లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గాని సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకుపునరావాసంమరియు



జీవనోపాధికల్పించడం కోసంతెలంగాణ ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది.తెలంగాణ ప్రాంతానికి చెందినమావోయిస్టు అగ్రనాయకులు జన జీవన ప్రవంతిలో కలిసినట్లయితే, వారికి ప్రత్యేకమైన నగదు ఇతర పునరావాస సదుపాయాలు తక్షణమే అందించడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు.

# అర్హులకు అందని సంక్షేమ ఫలాలు

**ప్రభుత్వం మారిన మంజూరు కానీ రేషన్ కార్డులు, పింఛన్లు**
**రాజకీయ జోక్యంతో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు**
**ఆరు గ్యారెంటీలు అమలులో ప్రభుత్వం విఫలం**
**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
**వందలాదిమందితో ఎండిఓ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా**



**భద్రాచలం మే 09 (అక్షరం న్యూస్)**

అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు.

భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలు ఎండిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించి పార్టీ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే భద్రాచలం పట్టణంలో అన్ని వార్డులలో సర్వే నిర్వహించడం జరిగిందని వచ్చిన సమస్యలను ప్రజలను కదిలించి వారి సమక్షంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న పద్ధతుల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యం కారణంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు రావడం లేదని అనర్హులకు ఇల్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సొంత స్థలం లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఫించన్లు కొత్తగా ఇవ్వలేదని, ప్రభుత్వం మారిన అదే పరిస్థితి కొనసాగుతోందని నేటికీ కొత్త రేషన్ కార్డులు పింఛన్లు మంజూరు కాకపోవటం దారుణమని అన్నారు. అనేకమంది పేదలకు ఫ్రీ కరెంటు, గ్యాస్ సబ్సిడీ అందడం లేదని అన్నారు.భద్రాచలం పట్టణం గోదావరి వరద ముంపుకు గురికాకుండా కరకట్ట ఎత్తు పెంచి పొడిగించి పటిష్ట పరచాలని అందుకు జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే,ఎంపీలు కృషి చేయాలని అన్నారు. సుభాష్ నగర్ శివారులో పొడిగిస్తున్న కరకట్ట పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో శివారు కాలనీలలో కరెంటు స్తంభాలు లేక చీకటిలో మగ్గుతున్న పరిస్థితి ఉందని తక్షణమే కరెంటు స్తంభాలు వేయాలని అన్నారు. రామాలయం దగ్గరలో కరకట్టపై చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే పట్టణ శివారు ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి ఉస్తేలా జ్యోతి, నకిరికంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, చుక్కా మాధవరావు, జీవనజ్యోతి,చాట్ల శ్రీనివాస్,ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, అజయ్ కుమార్,డి రాఘవయ్య, కొలగాని రమేష్, డి కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో అన్ని పరిశ్రమలు భాగస్వామ్యం కావాలి.

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**పాల్వంచ మే 09 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని పరిశ్రమలు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలో ఎస్ సి ఏ, ఏడిపి, డి ఎం ఎఫ్ టి, సి ఆర్ ఎస్, పి ఎం కె ఎస్ వై, ఆర్టికల్ 275, నాబార్డ్ మరియు టి జి ఎఫ్ డి సి నిధుల ద్వారా పురోగతిలో ఉన్న పనులు మరియు చేపట్టనున్న పనులపై జిల్లాలోని సింగరేణి, కే టి పి ఎస్, బి టి పి ఎస్, నవభారత్, ఐ టి సి, టీ జి ఎఫ్ డి సి పరిశ్రమల ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కేటాయించిన అన్ని రకాల నిధులను సద్వినియోగం చేసుకొని జిల్లా అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు వారు సి ఎస్ ఆర్ కింద ఎంత నిధులు మంజూరు చేస్తారో మే 15 లోపల నివేదికలు అందించాలని కలెక్టర్ అన్నారు. దీని ద్వారా జిల్లాలో ఎక్కడ అభివృద్ధి చేయాలి అనేది ప్రణాళికలు రూపొందించవచ్చని తెలిపారు. పరిశ్రమలు తమ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పరిశ్రమలు కేటాయించే సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం, త్రాగునీరు మరియు అంగన్వాడీల అభివృద్ధికి కేటాయిస్తామని తెలిపారు. పరిశ్రమలు కేటాయించే సి ఎస్ ఆర్ నిధులు 20 శాతం స్థానిక అవసరాలకు 80 శాతం ఇతర అవసరాలకు కేటాయిస్తామన్నారు. సి ఎస్ ఆర్ కింద పరిశ్రమలు గత సంవత్సరంలో మంజూరు చేసిన నిధుల వివరాలు తెలియజేయాలన్నారు. నవభారత్ వారు నిర్వహిస్తున్న వృత్తి విద్య తరగతులు పై విస్తృత ప్రచారం కల్పించాలని అదేవిధంగా నవభారత్ లో తయారయ్యే ఇటుకలు కేవలం 6 రూపాయలకే విక్రయిస్తున్నారని వాటిని ప్రభుత్వ కట్టడాలకు అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవడం ద్వారా నిర్మాణవ్యయం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. నవభారత్ పరిసర ప్రాంతాలైన జగ్గు తండా మరియు ఎర్ర తండా అభివృద్ధికి మరియు వారి త్రాగునీటి ఇబ్బందులను తొలగించడానికి 50 శాతం నిధులు కేటాయించాలన్నారు. సెక్షన్ 135 షెడ్యూల్ 7 ద్వారా పరిశ్రమలు తమ పరిధిలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ కోరారు.టీ జి ఎఫ్ డి సి పరిధిలో అడవిలో వెదురు, సుబాబులు, ఇప్ప, కరక్కాయ, చింత, వేప మరియు ఉసిరి విస్తృతంగా నాటడం ద్వారా గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 27 వేల ఎకరాల్లో టిటిసి సంస్థ కోసం జామ్ ఆయిల్ సాగు రైతులు చేపడుతున్నారని, కానీ ఆ జామాయిల్ ఆకుల ద్వారా ఆయిల్ తయారీ చేయడానికి రైతులకు అవగాహన కల్పించేలా ఐటీసీ సంస్థ వారు చర్యలు చేపట్టాలని అన్నారు. దానికిగాను ఐటిసి సంస్థ ప్రతినిధి పైలెట్ ప్రాజెక్టుగా ఆకులు సేకరించి ఆయిల్ ఎంత పరిమాణంలో వస్తుందో పరిశీలించి అమలు చేస్తామని కలెక్టర్ కు తెలిపారు. ఆర్టికల్ 275 ద్వారా జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆపరేషన్ థియేటర్లు, మార్చురీలు తదితర నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ సి ఎ, ఏడిపి, నాబార్డ్, పి ఎం కె ఎస్ వై నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిశ్రమల ప్రతినిధులకు జిల్లాలో ఆరు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 84 లక్షలు వ్యయంతో నిరుద్యోగ యువతకి ప్రభుత్వ ఐటిఐ ద్వారా వెల్డింగ్ పై శిక్షణ ఇచ్చి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఆస్పిరేషనల్ జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఫ్యాన్లు, లైట్లు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. వైద్య శాఖ పరిధిలో కేవలం ఒక్క రోజులోనే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరం ఉన్నచోట ఫ్యాన్లు బిగించామన్నారు. డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా జిల్లాలోని అన్ని అంగన్వాడిలలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశామన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో త్రాగునీటి సమస్య పరిష్కరించే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

పోలీస్ శాఖలో వారికి కావలసిన సౌకర్యాల కల్పనకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లు ఉన్నప్పటికీ చాలా చోట్ల మరుగుదొడ్లు లేవని, అదేవిధంగా అవసరమైనన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కాబట్టి అన్ని పరిశ్రమల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడపడానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ సంజీవరావు, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నలిని, మరియు సింగరేణి, నవభారత్, కేటీపీఎస్, బి టి పి ఎస్, ఐ టి సి పరిశ్రమల ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# యోగా అందరికి ఉపయోగం

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డిఎస్పీ రెహమాన్**

**భద్రాద్రి కొత్తగూడెం మే 09 (అక్షరం న్యూస్)**



మానసిక ఒత్తిడి అధిగమించేందుకు యోగా ఒక్కటే అత్యుత్తమ మార్గమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రముఖ యోగ గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ క్యాంపు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యమన్నారు. చిన్నప్పటి నుండే యోగ పట్ల మక్కువ పెంచుకోవడం ద్వారా చేకూరే ప్రయోజనాలను చెప్పి పిల్లల్లో స్ఫూర్తి నింపారు. శిక్షణ పొందిన వారికి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందించి అభినందించారు.

# నిర్దిష్ట అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి....

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి

### రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్





**జ్యోతినగర్ ఎన్టిపిసి మే 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నిర్దిష్ట అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారంరామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. రైల్వే స్టేషన్ ఎదురుగా వీధి వ్యాపారుల కోసం నిర్మిస్తున్న భవనం, పికే రామయ్య కాలనీలోని రోడ్డు నిర్మాణ పనులు, రాజీవ్ రహదారి వద్ద డ్రైనేజీ పనులు, సి.ఎస్.ఆర్ క్లబ్ వద్ద అగ్నివీర్ శిక్షణ కేంద్రం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సందర్శించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వీధీ వ్యాపారుల కోసం నూతనంగా రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు కలెక్టర్ పరిశీలించి, స్థానికులకు ఇక్కడ అవకాశం కల్పించాలని, దీనిని పూర్తి చేసేందుకు అవసరమైన మరో 30 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా పి.కే రామయ్య కాలనీలో నిర్మించిన రొడ్డు నిర్మాణ పనులు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న హెచ్.కే.ఆర్. డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించి, పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సి.ఎస్.ఆర్. క్లబ్ జవహర్ నగర్ స్టేడియం పక్కన 126 మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న శిక్షణ కేంద్రం అగ్ని వీర్ యువ శక్తిని పరిశీలించి అభ్యర్థులకు నాణ్యమైన భోజనం, విద్య, మంచి శిక్షణ అందేలా చూడాలని అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర పారిశుధ్యం, అభివృద్ధి, పన్ను వసూలు వంటి పలు అంశాల పై రివ్యూ చేశారు. లిఎర్లీ బర్డ్ స్కీం కింద ఆస్తి పన్ను వసూలు రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిచిన రామగుండం నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ అభినందించారులి.రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి నిర్ణీత సమయంలో పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం రామగుండం హెడ్ క్వార్టర్ లోని పెద్ద చెరువు పక్కన ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ భూమిని శుభ్రం చేసి మట్టితో నింపాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి ఆర్.డి.ఓ.సురేష్, ఈ రామన్, తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# చందానగర్ లో భారీ అగ్ని ప్రమాదం

### కిలోమీటర్ల మేర ట్రాఫిక్..!

### షాపింగ్ మాల్స్, ఆస్పత్రుల్లో సేఫ్టీ ప్రికాషన్స్ నామమాత్రం..!

### పర్మిషన్ ఇచ్చేటప్పుడు అధికారుల నిర్లక్ష్యమా?



**శేరిలింగంపల్లి మే 9 అక్షరం క్రైమ్ ప్రతినిది**

చందానగర్ డివిజన్ పరిధిలో గల సెంట్రో షోరూంలో మరోసారి అగ్నికి ఆహుతి అయింది. గతంలో ఇదే బిల్డింగ్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ బిల్డింగ్ లో నూతనంగా సెంట్రో షోరూం ఏర్పాటు చేసిన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో సెంట్రో షోరూం బోర్డుకు షార్ట్ సర్క్యూట్ అయింది. క్రమంగా బిల్డింగ్ మొత్తం మంటలు వ్యాపించాయి, షోరూం లో పనిచేసేవారు అప్రమత్తమై షోరూం బయటకు పరుగులు పెట్టారు. మంటలు క్రమంగా ఎక్కువై షోరూంలో ఉన్న వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి, పక్కనే ఉన్న ఆర్కే షోరూం కు మంటలు వ్యాపించడంతో ఆ షోరూం కూడా అగ్నికి ఆహుతి అయింది. అనంతరం పక్కనే ఉన్న ఆసుపత్రికి కూడా మంటలు ఎగబాకాయి... దాదాపు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో అగ్నిమాపక సిబ్బంది రావడానికి అంతరాయం కలిగింది. ప్రమాదాన్ని చూసి వాహనదారులు పరుగులు తీశారు, అగ్నిమాపక సిబ్బంది ఆలస్యంగా వచ్చిన నేపథ్యంలో ఇంతలోనే సెంట్రో షోరూం, ఆర్కే షోరూం లు మంటల్లో పూర్తిగా దగ్ధమయ్యాయి. ఫైర్ సిబ్బంది హాస్పటల్ లోని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఆసుపత్రి లోని పేషెంట్స్ ను బయటికి తీసుకొచ్చారు. ప్రమాదం జరుగుతున్న సమయంలో హాస్పిటల్ లోని ఫైర్ సేఫ్టీ పైపులను ఆన్ చేసిన ప్రయోజనం లేకుండా పోయింది. ఇలాంటి పెద్ద పెద్ద మాల్స్, షాపింగ్ మాల్స్, ఆస్పత్రుల్లో సేఫ్టీ ప్రికాషన్స్ నామమాత్రంగా ఉంచి మేడిపండు చూడు మేలమై ఉండును అన్న చందంగా చూడడానికి మాత్రమే ఫైర్ పైప్స్ కనిపిస్తాయి ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు అవి నిరుపేయోగంగా ఉండడం అందరినీ ఆశ్చర్యపరిచింది. మంటలు ఆర్పేందుకు వచ్చిన ఫైర్ సిబ్బంది ఆ పైపులను ఆన్ చేసిన నేపథ్యంలో అవి పని చేయకపోవడంతో ఫైర్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే 10 ఫైర్ ఇంజన్లలో కూడా వాటర్ అయిపోవడంతో జలమండలి వారికి తెలియజేయడంతో వాటర్ ట్యాంకులు పంపారు అనంతరం మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. కొన్ని గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ గురించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఉగ్రవాదానికి ఊతమిచ్చేలా సోషల్ మీడియాలో సూరపల్లి సుజాత పోస్టులు

## ఖండించిన న్యాయ శాస్త్ర విద్యార్థులు

## శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కు ఫిర్యాదు



**పెద్దపల్లి టౌన్ మే 9 అక్షరం న్యూస్**

శాతవాహన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత సామజిక మాధ్యమాల వేదికగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల వ్యతిరేఖ వ్యాఖ్యలు చేసిన తరుణంలో ఎల్.ఎల్.బి విద్యార్థి సముద్రాల రాజేందర్ మాట్లాడుతూ ఒక పక్క గత నెలలో కాశ్మీర్ పహెల్గాం జిల్లాలో ఉగ్రవాద దాడుల్లో మరణించిన పౌరుల సంఘటన పట్ల యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్న తరుణంలో మన దేశ పౌరులుగా మనకు కూడా శత్రుదేశం పాకిస్తాన్ పట్ల కడుపు రగిలిపోతున్న సందర్భంలో ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత ఉగ్రవాద దాడుల్లో మరణించిన భారత పౌరులు మరియు వారి కుటుంబాల పట్ల కనీసం కనికరం గాని సానుభూతి గాని లేకుండా ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత రక్షణ రంగం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించడానికి చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అనే సైనిక చర్య పట్ల("సింధూరం అంటే రక్త సింధూరం లాంటిదా? నేనేదో భక్తి ,పూజ ,శుభానికి సంకేతం అనుకునేదాన్ని ...యుద్దాలు శవాలను ,శకలాలను మిగులుస్తాయి కానీ శాంతిని కాదు" ) అంటూ శత్రుదేశానికి మద్దతు తెలిపే విదంగా వ్యంగ్యంగా మాట్లాడడం ఉగ్రవాదానికి ఊతమిచ్చే విధంగా ఉగ్రవాదులకు సానుభూతి తెలిపే విధంగా సమాజంలో ఉగ్రవాదులు తయారు అయ్యే విధంగా మాట్లాడటాన్ని సగటు భారత పౌరులుగా సుజాత గారి వ్యాఖ్యల పట్ల సిగ్గు పడుతున్నాంఅని తెలిపారు . ఎల్.ఎల్.బి విద్యార్థి వేముల అనిల్ కుమార్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలే వేదికగా ఆపరేషన్ సింధూర్ పై వ్యంగ్యంగా మాట్లాడిన మాటలు భారతదేశ సార్వభౌమత్వాన్నే కాక ప్రాణాలకు తెగించి యుద్ధం చేస్తున్న సైనికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా,రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని తెలితెలిపారు . ఈ వ్యాఖ్యలను దేశద్రోహంగా పరిగణించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు చెప్పినట్టు ఈ క్లిష్టమైన సమయంలో ప్రభుత్వ అధికారులు దేశానికి వ్యతిరేకంగా గనక వ్యాఖ్యలు చేస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం అనే మాటలను అనుసరిస్తూ సూరేపెల్లి సుజాత గారిని వెంటనే ఉన్నత విద్యా మండలి సభ్యురాలు పదవి నుండి అలాగే ఉద్యోగం నుండి తొలగించేందుకు పై అధికారులకు ప్రభుత్వానికి సిఫారసు చేసి తనపై చట్టపరమైన చర్యలు తీసుకోవ డానికి సహకరించగలరని శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఎల్.బి విద్యార్థులు సముద్రాల రాజేందర్ ,వేముల అనిల్ కుమార్ ,న్యాతను నరేష్ మరియు పయ్యావుల శివకుమార్ ఉన్నారు .

# గ్రేట్ విజన్ క్లబ్ నూతన అధ్యక్షులుగా జాల పుల్లారావు..











**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 9 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా గ్రేట్ విజన్ క్లబ్ 2025.26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా జాల పుల్లారావును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ కార్యవర్గాన్ని ప్రకటించారు.

నూతన అధ్యక్షులుగా జాల పుల్లారావు ఉపాధ్యక్షురాలుగా జాల మహాలక్ష్మి సెక్రటరీగా గంగవరపు కిషన్ రాయి ట్రెజరర్ ఉయ్యూరి రామకృష్ణ జిఎంటి కోఆర్డినేటర్ గా కట్టా శేఖర్ బాబు జిఎస్టి కోఆర్డినేటర్ గా మచ్చ రామారావు జి ఈ టి కోఆర్డినేటర్ గా ఎలమద్ది శ్రీనివాసరావు వీఆర్వోగా కొర్లకుంట నాగేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు శ్రీకాంత్ తెలిపారు అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ ఉం ద్రు వరలక్ష్మి జెసి (ఈ) చింతోజు నాగేశ్వరరావు క్లబ్ సభ్యులు తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# ఎన్టీపీసీ టౌన్షిప్ విధుల నుండి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### ... కామ్రేడ్ చిలుక శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్,**

ఎన్టిపిసి జ్యోతి నగర్ టౌన్షిప్ లో పనిచసే కన్జర్వెన్సీ కాంట్రాక్టు కార్మికుల కు ఒప్పందం ప్రకారం 1020 రూపాయల అలవెన్సులు చెల్లించాలని, తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. టౌన్షిప్ లోని సివిల్ కార్యాలయం ఎదుట వారు ధర్నా చేశారు. తమకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ టౌన్షిప్ కంజరవెన్సీ విభాగాలలోనీ నాలుగు జోన్స్ లలో పనిచేస్తున్న దాదాపు 100 మంది మహిళలు మరియు పురుష కార్మికులు గత 35 సంవత్సరాల నుండి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కానీ ఈ యొక్క జోన్లలో కొత్త టెండర్ లలో మందిని తగ్గింపు చేసి చూపిస్తున్నారు దీని వలన మిగతా కార్మికుల పరిస్థితి అయోమయ పరిస్థితిలో ఉన్నారు,కొత్త టెండర్లు ఇవ్వడం ఇట్లా ప్రతి జోన్లలో చాలామంది కార్మికులను తగ్గించి టెండర్లు పిలవడం జరిగినది దీనివలన గత 35 సంవత్సరాల నుండి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి కార్మికులనుండి కొంతమంది కార్మికులు ఎన్టిపిసి యాజమాన్యం ఆదేశాల మేరకు 60 సంవత్సరాలు పైబడినటువంటి వాళ్ళను డిపెండెంట్ ఉద్యోగం పెట్టుకోమని ఆదేశించడంతో చాలామంది సీనియర్ కార్మికులు డిపెండెంట్ లు పెట్టుకొని వారు పని మానేసినారు ఇలాంటి కార్మికుల కొందరిని ఈ యొక్క కొత్త టెండర్లలో పొందపరచలేదు,.దీనివలన చాలామంది కార్మికులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది కావున ఈ యొక్క టెండర్ల లొ పాత టెండర్లలో ఉన్నటువంటి కార్మికుల అందరిని యధావిధిగా పనిలో కొనసాగించాలని లేని యెడల ముందు జరుగబోయే పరిణామాలకు ఎన్టీపీసీ యాజమాన్యం బాధ్యత వహించాలని తెలియజేస్తున్నాము.అలాగే 2022లొ ఎన్టీపీసీ యాజమాన్యం తో జరిగినటువంటి అగ్రిమెంట్ ప్రకారం 1020/- రూపాయలు గత 16 నెలల నుండి ఈ యొక్క కార్మికులకు ఇవ్వడం లేదు యొక్క కార్మికులకు 16, నెలల ఏరియార్స్ వెంటనే చెల్లించాలని కోరుచున్నాము.అలాగే ఈ యొక్క నాలుగు జోన్స్ ఒకటిగానే క్లబ్ చేసి టెండర్ పిలవడం జరిగినది ఈ ఒక్క టెండరు ఏ రాజేశం అండ్ కంపెనీ కి టెండర్ రావడం జరిగినదికావున వెంటనే పై సమస్యలను పురస్కరించుకుని ఎన్టీపీసీ టౌన్ షిప్ టి ఏ డి అధికారులను కలిసి పై విషయాలు చర్చించడం జరుగింది పలుమార్లు ఎన్టీపీసీ యాజమాన్యం తో పాటు సంబంధిత కాంట్రాక్టర్ కూడా మాకు సంబంధం లేదు మీరు ఏమైనా చేసుకోండి అని దాటవేశారు ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి బి బుచ్చన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు పుట్టపాక స్వామి, డి రవి, ఆర్ క్రిష్ణ, మొండయ్య, ఓదెలు, డి నర్సయ్య, డి రమేష్, పి శంకర్, చిరంజీవి, రాయమల్లమ్మ,సూరమ్మ, ఓదమ్మ, హైమావతి, పద్మ, స్వరూప, సంధ్య, కన్నమ్మ, సరోజన, లక్ష్మి, లతో పాటు 70, మంది కార్మికులు పాల్గొన్నారు.

# రామగుండం నగరపాలక సంస్థలు వందరోజుల కార్యాచరణ ప్రత్యేక కార్యక్రమం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పారిశుద్ధ్య నిర్వహణతో పాటు అన్ని మున్సిపల్ సేవలను మరింత సమర్ధవంతంగా అందించేందుకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికా రూపొందించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులు , రెవెన్యూ , పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో వరదలు , అంటు వ్యాధుల ను నివారించడానికి నాలాల్లో పూడిక తొలగించి సాఫీగా ప్రవహించేలా చేయడం , ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ , తరలింపు , దోమలు పెరగకుండా నివారించడం తదితర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందిని గుర్తించి ప్రతి నెలా నగదు అవార్డు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆదేశించారని వెల్లడించారు. ఆయన ఆదేశాల ప్రకారం ఉత్తమ సేవలందించిన కొందరిని గుర్తించి రెండు వేల నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని అన్నారు. వార్డు అధికారులు డివిజన్ స్థాయిలో ప్రణాళికా రూపొందించుకొని మున్సిపల్ సేవలందిస్తున్న తీరు , క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు , అమలవుతున్న సంక్షేమ పథకాలను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని అన్నారు. వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసే కంటే ముందే సమస్యను వార్డు అధికారులు గుర్తించి పరిష్కరింపజేసే ప్రయత్నం చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేసి ఇందిరమ్మ ఇండ్లు , ఆహార భద్రతా కార్డుల అర్హుల జాబితా వెంటనే సమర్పించాలని అన్నారు. ఎర్లీ బర్డ్ ఆఫర్ ఐదు శాతం రాయితీ తో ఆస్తి పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ముందంజలో ఉండడానికి వార్డు అధికారులు , సహాయకులు , రెవెన్యూ అధికారులు , సిబ్బంది సమష్టి కృషి కారణమని అందరినీ అభినందించారు. ఈ సంధర్భంగా ఉత్తమ సేవలందించిన వారికి మేమేంటో బహుకరించి ప్రశంసించారు. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఇ ఇ రామన్ , డి ఇ ఇ హన్మంత రావు నాయక్, ఆర్ ఓ ఆంజనేయులు, ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా, సానిటరీ ఇన్స్పెక్టర్ లు కిరణ్ , కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కే.బసవరాజు ను సిద్దిక్ నగర్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ గా గెలిపిద్దాం

గడియారం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయండి కే.బసవరాజు అసోసియేషన్ కమిటీ కంటెస్టెంట్ ప్రెసిడెంట్



కొండాపూర్ మే 9 అక్షరం ప్రతినిధి

కొండాపూర్ డివిజన్ పరిధిలో గల సిద్దిక్ నగర్ అసోసియేషన్ కమిటీ ఎన్నికలు 11 తారీఖు ఉదయం 7 గంటల నుండి 3 గంటల వరకు నిర్వహిస్తారు. కాలనీ ప్రజలు కే.బసవరాజు ప్రెసిడెంట్ గా సీరియల్ నెంబర్ 3 గడియారం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ నేను స్థానికున్ని ప్రతి ఒక్కరి సమస్య నాకు తెలుసు వారి సమస్యలు పరిష్కరించడానికి, కాలనీలో మౌలిక వసతులు కల్పించడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుతం అసోసియేషన్ అధ్యక్షునిగా ఉన్నందున నాకు అపూర్వమైన అనుభవం ఉంది. కాలనీ ప్రజలు గతంలో నేను చేసిన అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని భారీ మెజారిటీతో ఈసారి కూడా గెలిపిస్తే కాలనీ అభివృద్ధికి అనుక్షణం కృషి చేస్తానని కే.బసవరాజు తెలిపారు. జనరల్ సెక్రటరీ గా రవి యాదవ్, ట్రెజరర్ గా వెంకటస్వామి అదేవిధంగా మా ప్యానెల్ అభ్యర్థులను సీరియల్ నెంబర్ 3 గడియారం గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేయాలని కోరారు.

# మాజీ మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన..

## సీనియర్ యల్లంకి సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 9 /వైరా (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కీర్తిశేషులు రాయల వెంకట శేషగిరిరావు విగ్రహావిష్కరణ మిట్టపల్లి గ్రామంలో జరిగే బహిరంగ సభ కార్యక్రమానికి విచ్చేయుచున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ పురపాలక - ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కి బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ యల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో హెలిప్యాడ్ వద్ద ఉన్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు %డ% మాజీ సొసైటీ చైర్మన్ పాలుదాస్ కృష్ణమూర్తి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్యా సేవా, తాళ్లూరి రామారావు, మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు..ఎన్టీపీసీ టౌన్షిప్ విధుల నుండి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి ... కామ్రేడ్ చిలుక శంకర్ జిల్లా ఉపాధ్యక్షులుజ్యోతి నగర్ ఎన్టిపిసి మే 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్, ఎన్టిపిసి జ్యోతి నగర్ టౌన్షిప్ లో పనిచేసే కన్జర్వేన్సీ కాంట్రాక్టు కార్మికుల కు ఒప్పందం ప్రకారం 1020 రూపాయల అలవెన్సులు చెల్లించాలని, తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. టౌన్షిప్ లోని సివిల్ కార్యాలయం ఎదుట వారు ధర్నా చేశారు. తమకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ టౌన్షిప్ కంజర్వేన్సీ విభాగాలలోని నాలుగు జోన్స్ లలో పనిచేస్తున్న దాదాపు 100 మంది మహిళలు మరియు పురుష కార్మికులు గత 35 సంవత్సరాల నుండి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కానీ ఈ యొక్క జోన్లలో కొత్త టెండర్ లలో మందిని తగ్గింపు చేసి చూపిస్తున్నారు దీని వలన మిగతా కార్మికుల పరిస్థితి అయోమయ పరిస్థితిలో ఉన్నారుకొత్త టెండర్లు ఇవ్వడం ఇట్ల ప్రతి జోన్లలో చాలామంది కార్మికులను తగ్గించి టెండర్లు పిలవడం జరిగినది దీనివలన గత 35 సంవత్సరాల నుండి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నట్టు వంటి కార్మికులనుండి కొంతమంది కార్మికులను ఎన్టిపిసి యాజమాన్యం ఆదేశాల మేరకు 60 సంవత్సరాలు పైబడినటువంటి వాళ్ళను డిపెండెంట్ ఉద్యోగం పెట్టుకోమని ఆదేశించడంతో చాలామంది సీనియర్ కార్మికులు డిపెండెంట్ లు పెట్టుకొని వారు పని మానేసినారు ఇలాంటి కార్మికుల కొందరిని ఈ యొక్క కొత్త టెండర్లలో పొందపరచలేదుదీనివలన చాలామంది కార్మికులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది కావున ఈ యొక్క టెండర్ల లో పాత టెండర్లలో ఉన్నటువంటి కార్మికుల అందరిని యధావిధిగా పనిలో కొనసాగించాలని లేని యెడల ముందు జరుగబోయే పరిణామాలకు ఎన్టీపీసీ యాజమాన్యం బాధ్యత వహించాలని తెలియజేస్తున్నాము.అలాగే 2022లో ఎన్టీపీసీ యాజమాన్యం తో జరిగినటువంటి అగ్రిమెంట్ ప్రకారం 1020/- రూపాయలు గత 16 నెలల నుండి ఈ యొక్క కార్మికులకు ఇవ్వడం లేదు యొక్క కార్మికులకు 16, నెలల ఏరియార్స్ వెంటనే చెల్లించాలని కోరుచున్నాము.అలాగే ఈ యొక్క నాలుగు జోన్స్ ఒకటిగానే క్లబ్ చేసి టెండర్ పిలవడం జరిగినది ఈ ఒక్క టెండరు ఏ రాజేశం అండ్ కంపెనీ కి టెండర్ రావడం జరిగినది.కావున వెంటనే పై సమస్యలను పురస్కరించుకుని ఎన్టీపీసీ టౌన్ షిప్ టి ఏ డి అధికారులను కలిసి పై విషయాలు చర్చించడం జరుగింది పలుమార్లు ఎన్టీపీసీ యాజమాన్యం తో పాటు సంబంధిత కాంట్రాక్టర్ కూడా మాకు సంబంధం లేదు మీరు ఏమైనా చేసుకోండి అని దాటవేశారు

ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి బి బుచ్చన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు పుట్టపాక స్వామి, డి రవి, ఆర్ క్రిష్ణ, మొండయ్య, ఓదెలు, డి నర్సయ్య, డి రమేష్, పి శంకర్, చిరంజీవి, రాయమల్లమ్మ,సూరమ్మ, ఓదమ్మ, హైమావతి, పద్మ, స్వరూప, సంధ్య, కన్నమ్మ, సరోజన, లక్ష్మి, లతో పాటు 70, మంది కార్మికులు పాల్గొన్నారు.

## భారత సైన్యం ప్రదర్శించిన తీరుకు భారతీయుడిగా గర్వపడుతున్నాను..

### దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలగట్టలేనిది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 9 /వైరా ( అక్షరంన్యూస్)

భారత సైన్యం ప్రదర్శించిన తీరుకు భారతీయుడిగా గర్వపడుతున్నాను..దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలగట్టలేనిది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ...మాట్లాడుతూ... ఉగ్రవాదం ఉన్నాడు ఏ రూపంలో ఉన్న ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేది కాదని ఉగ్రవాదం ఎప్పటికైనా అంతం కావాల్సిందేనని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుధళాలు జరుపుతున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగా ఉన్నదని ఆయన అన్నారు. పహల్గం ఉగ్ర దాడుల్లో అమాయక దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆ బాధతో దేశం కన్నీరు పెట్టిందని ఆయన గుర్తు చేశారు. ఆ దాడికి ప్రతి కారంగా దేశ సాయుధ దళాలు ఉగ్రవాదుల స్థావరాల నిర్మూలనకు ఆపరేషన్ సింధూర్ పేరుతో తమదైన శైలిలో దాడులకు పాల్పడడం చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారని ఆయన అన్నారు. కానీ నాటి నుంచి నేటి వరకు దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలగట్టలేనిదని సాయుధ దళాల పోరాట పటిమ దేశ ప్రజలకు గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగు కావాలని ఆయన తెలిపారు.

## కేటిఆర్ కి ఘజమాలతో ఘన స్వాగతం

### - పోట్రు,దుగ్గిదేవర,కొప్పుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, కోయ నృత్యాలు,

### తిన్మార్ దప్పులు, గిరజనులతో భారీ ఊరేగింపు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 9 /తల్లాడ (అక్షరంన్యూస్ )

టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ ఐటీ శాఖామాత్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు తల్లాడ ప్రజానీకం ఘన స్వాగతం పలికింది. డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు కాంస్య విగ్రహావిష్కరణకు తల్లాడ విచ్చేసిన కేటీఆర్ కు పోట్రు ప్రవీణ్, దుగ్గిదేవర యుద్దిష్టర్, కొప్పుల అవినాష్ లు గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా జననీరాజనంతో మందు వేసవిలో సైతం తడిసి ముద్దయ్యారు కేటీఆర్. తీన్మార్ దప్పులు, కోయ నృత్యాలు, గిరిజనుల సాంప్రదాయ నాట్యాలతో తల్లాడ నుండి మిట్టపల్లి వరకు కోలాహలం గా సాగింది కేటీఆర్ ర్యాలీ. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలం మిట్టపల్లికి విచ్చేసిన కేటీఆర్ కు బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు నీరాజనం పలికారు. ప్రజలు చూపించిన ప్రేమాభిమానాలకు కేటీఆర్ మంత్రముగ్ధుడయ్యారు.

## వరుసగా మూడుసార్లు గోల్డ్ మెడల్ సాధించిన మానస

### సింగరేణి ఉద్యోగమే లక్ష్యంగా ముందుకెళ్తున్న బీటెక్ విద్యార్థిని



రామగిరి, (పెద్దపెల్లి జిల్లా) మే 09 అక్షరం న్యూస్ :

పెద్దపల్లి జిల్లాలోని చిన్న గ్రామమైన కల్వచర్ల ఇప్పుడు ఓ పెద్ద గర్వకారణంగా మారింది. ఆ గౌరవానికి కారణం %-% కంబాల మానస. మంథని జేఎన్టీయూలో మైనింగ్ ఇంజనీరింగ్ చదువుతోన్న ఈ యువతి, వరుసగా మూడేళ్ల గోల్డ్ మెడల్ సాధించి లి"మేధోమథనంలో మాణిక్యంలా"లి మెరిసింది. నాలుగో ఏడాది ఫలితాలు వచ్చిన తర్వాత మరో గోల్డ్ మెడల్ తన ఖాతాలో చేరుతుందన్న విశ్వాసంతో ముందుకు సాగుతోంది.సాధన వెనుక స్థిరమైన సంకల్పం :2021లో బీటెక్‌లో అడుగుపెట్టిన మానసకు మొదటి సంవత్సరం నుంచే విజయం మీద పట్టు బలంగా ఉన్నది. ప్రతి సంవత్సరం మెరిట్‌లో అగ్రస్థానాన్ని సాధించి కళాశాల గర్వించుకునే విధంగా చేసింది. విద్యార్థిగా కాకుండా, పట్టుదల కలిగిన పోటీదారుగా మానస ఎదుగుతోంది. కుటుంబమే ధైర్యం -తల్లిదండ్రుల ప్రోత్సాహమే శక్తి :"నన్ను నమ్మి, ప్రోత్సహించిన తల్లిదండ్రులే నా విజయానికి మూలం," అని చెప్పిన మానస, తన తండ్రి కంబాల రాజయ్య, తల్లి ప్రశాంతి అంద ఎంతో గాఢంగా ఉందని తెలిపింది. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఆమె సాధనకు ఇదొక స్ఫూర్తిదాయక ఉదాహరణ.సింగరేణి ఉద్యోగమే లక్ష్యం :సామాన్య కుటుంబంలో జన్మించినా, అసామాన్య లక్ష్యాలు పెట్టుకుని మానస చదువుతో పాటు కెరీర్ గమ్యాన్ని కూడా స్పష్టంగా నిర్దేశించుకుంది. "సింగరేణి సంస్థలో మైనింగ్ ఇంజనీర్‌గా సేవ చేయాలనేదే నా లక్ష్యం" అని ఆత్మవిశ్వాసంతో చెబుతోంది.

## భూ సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు ...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయంను సందర్శించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, మే -09 అక్షరం న్యూస్

రెవెన్యూ సదస్సుల ద్వారా వస్తున్న భూ సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సందర్శించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడు మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని భూ భారతి చట్టం కింద భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మే 19 వరకు ఉన్న షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, భూ రికార్డుల సమస్యలు ఉంటే ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఎలిగేడు మండలంలో ఇప్పటివరకు ప్రజల నుంచి 614 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, కోర్టు సమస్యలు, కుటుంబ వివాదాలు మినహాయించి మిగిలిన భూ సమస్యలను జూన్ 2 లోపు పరిష్కరించేలా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బషీరుద్దీన్, తహసిల్దార్ యాక్కన్న, డిప్యూటీ తహసీల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖండ హరినామ సంకీర్తనలో గోవర్ధనగిరి కళాకారులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) మే 09:

తిరుమల తిరుపతి లో అఖండ హరినామ సంకీర్తనలు కార్యక్రమంలో మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బాలాంజనేయ భజన బృందం సభ్యులు తరలివెళ్లారు ఈ కార్యక్రమంలో కళాకారులు గౌడుగూరాజు, గొట్టిముక్కుల వెంకన్, కుసుంబ మధు, ముషీపట్లనాగమౌళి, ముషీపట్ల బలయ్య, ఆమనగంటి రామ్ శంకర్, కండ్లకోల్ల నాగరాజు గొల్లపల్లి శ్రీనివాస్,డి, రమేష్, ఎర్రం హరిప్రసాద్ గౌడుగు సారయ్య,బండి అనిల్ లు పాల్గొన్నారు.ం

## రాజబోయిన లక్ష్మి ప్రసన్న ను ఆశీర్వదించిన..

## వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్,.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 9/ వైరా (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం,రెడ్డిగూడెం గ్రామం లో యదవసంగం నేత రాజబోయిన సైదులు, నాగమల్లేశ్వరి దంపతుల పుత్రిక లక్ష్మీప్రసన్న ప్రధానం వేడుక జరిగింది. ఈ వేడుకలో తెలంగాణా యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యదర్శి, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్, హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. వారి వెంట తెలంగాణా యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు కోడి లింగయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మాల్సూర్ యాదవ్, జిల్లా నాయకులు వాకదాని రామకృష్ణ యాదవ్, తల్లాడ మండల అధ్యక్షులు రావబంటి వంశీ యాదవ్,నాయకులు మద్దెబోయిన పంపాద్రి యాదవ్, రావబంటి చందుయాదవ్,లింగయ్యయాదవ్, గుమ్మా సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా,మే 9 అక్షరం న్యూస్:

మండలంలోని తారుపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు రావి భాస్కర్ కుమార్తె వివాహం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ వివాహ మహోత్సవ వేడుకకు పలువురు నాయకులు హాజరై నూతన వధువును ఆశీర్వదించారు ఇందులో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సల్పల బాలకృష్ణ, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కామిడి వెంకట్ రెడ్డి, రైతు సంఘం నాయకులు కటకం శ్రీనివాస్, గూడెపు రాంరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ సింధూర్ తర్వాత టెర్రర్ స్లీపర్ సెల్స్ యాక్టీవ్ కాబోతున్నాయా..? ఏపీ, తెలంగాణ అలెర్ట్



భారత్–పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో ఏపీ, తెలంగాణ అలెర్ట్ అయ్యాయి. రాబోయే ఎలాంటి పరిస్థితులైనా తట్టుకునేలా అన్ని శాఖల అధికారులను సన్నద్ధం చేస్తున్నాయి. అందులనూ.. గత అనుభవాల దృష్ట్యా హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్ యాక్టీవ్‌పై తెలగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పెషల్ ఫోకస్ పెట్టడం ఆసక్తి రేపుతోంది. ఆపరేషన్ సింధూర్ తర్వాత టెర్రర్ స్లీపర్ సెల్స్ యాక్టీవ్ కాబోతున్నాయా? నిఘా వర్గాల హెచ్చరికలతో స్లీపర్ సెల్స్‌పై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయా? గత అనుభవాల దృష్ట్యా స్లీపర్ సెల్స్‌పై హైదరాబాద్ పోలీసు యంత్రాంగం డేగ కన్నేస్తోంది. మిస్ వరల్డ్ పోటీలు.. యుద్ధ సంకేతాలతో భాగ్యనగరం పోలీసులను ముఖ్యమంత్రి రేవంత్ అలెర్ట్ చేశారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేలా తెలుగు రాష్ట్రాలు సన్నద్ధమవుతున్నాయి.పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు ఇప్పటికే హెచ్చరికల జారీ చేశాయి. దాంతో.. కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై.. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేయాలని, బలగాలు అప్రమత్తంగా ఆదేశించింది. ఈ క్రమంలోనే.. దేశంలో అలెర్ట్ కొనసాగుతోంది. పహల్గామ్‌లో ముష్కర కర్కశకాండ వెనుక లోకల్ స్లీపర్‌సెల్స్ హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్లీపర్ సెల్స్ హెల్ప్ లేకుండా ఇలాంటి దాడి చేయడం అసాధ్యమని భద్రతా వర్గాలు కూడా భావిస్తున్నాయి.అందుకు అనుగుణంగానే.. ఉగ్రవాదులు.. వారికి సహకరించినవారి ఇళ్లపై భారత ఆర్మీ ఇప్పటికే ఉక్కుపాదం మోపింది. ఇప్పుడు ఏకంగా.. ఆపరేషన్ సింధూర్‌తో %ూాఖ%లోని ఐదు ఉగ్ర స్థావరాలతోపాటు పాకిస్తాన్‌లోని నాలుగు టెర్రర్ క్యాంపులపై ఎయిర్ స్ట్రైక్ చేసి పాక్ ఉగ్రమూకల పీచమణిచింది. అయితే, గతంలో దేశంలో ఎక్కడ ఉగ్ర కుట్రలు బయటపడ్డా వాటికి సంబంధించిన లింకులు హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్‌కు కనెక్ట్ అయిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది.ఒకవైపు మిస్ వరల్డ్ పోటీలు.. మరోవైపు వార్ ఇండికేషన్స్‌తో హైదరాబాద్‌పై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఆపరేషన్ సింధూర్, అనంతర పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సమీక్ష చేశారు. తెలంగాణలో భద్రత కట్టుదిట్టం చెయ్యాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రధానంగా.. ఎయిర్‌పోర్ట్‌లు, విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రత పెంచాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా నిఘా వ్యవస్థ పటిష్టానికి ఆదేశించారు. కేంద్ర రక్షణ రంగ సంస్థల దగ్గర మరింత భద్రత పెంచాలన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన టూరిస్టులకు తగిన రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు.అలాగే.. అత్యవసర పరిస్థితి ఎదురైతే నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా ఆహార నిల్వలు తగినంత ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెడికేటెడ్ మానిటరింగ్‌తో ఎప్పటికప్పుడు రిపోర్ట్‌లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తక్షణ నిర్ణయాలకు వీలుగా 24/7 అందుబాటులో అందుబాటులో ఉంటామని సీఎం, డిప్యూటీ సీఎం తెలిపారు. అటు.. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిఘా వ్యవస్థ పనితీరును సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.మరోవైపు.. ఆపరేషన్ సింధూర్ తర్వాత పరిస్థితులు, సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వివిధ శాఖల ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా.. విశాఖలోని తూర్పు నౌకాదళ కమాండ్ పరిధితో పాటు ఏపీలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న కీలకమైన రక్షణ రంగ సంస్థల దగ్గర భద్రత, తీరప్రాంత రక్షణపైనా చర్చించారు.

ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కునేలా అన్ని స్థాయిల్లోనూ అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వాల సన్నద్ధతపై కేంద్రం చేసిన సూచనలను పూర్తిగా అమలు చేయాలని.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల్లో భద్రతపై ప్రధానంగా దృష్టి పెట్టాలని మెరైన్ పోలీసులను ఆదేశించారు. నౌకాదళం, కోస్ట్‌గార్డు ఇతర రక్షణ దళాలతో సమాచారం పంచుకోవాలన్నారు. తిరుమల లాంటి ప్రదేశాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.మొత్తంగా.. భారత్–పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో ఏపీ, తెలంగాణ అలెర్ట్ అయ్యాయి. రాబోయే ఎలాంటి పరిస్థితులైనా తట్టుకునేలా అన్ని శాఖల అధికారులను సన్నద్ధం చేస్తున్నాయి. అందులోనూ.. గత అనుభవాల దృష్ట్యా హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్ యాక్టీవ్‌పై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టడం ఆసక్తి రేపుతోంది.

# మిస్ వరల్డ్ అందగత్తెల భద్రత కోసం ఆపరేషన్ మంకీస్..అక్కడున్న కోతుల తరలింపు!



మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ రాష్ట్రమంతా ముస్తాబవుతుంది.. వివిధ దేశాల నుండి తెలంగాణకు వచ్చే సుందరీమణులు రాష్ట్రంలోని ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనకు ఇప్పటికే రూట్ మ్యాప్ రెడీ అయింది.. అందులో భాగంగానే 14వ తేదీన వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పర్యటన ప్రదేశాల సందర్శనకు ప్లాన్ చేశారు.. వీటిలో యునెస్కో గుర్తింపుపొందిన ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయం, హనుమకొండ లోని వేయి స్తంభాల రుద్రేశ్వరాలయం, ఫోర్ట్ వరంగల్ సందర్శనకు సర్వం సిద్ధం చేస్తున్నారు. అయితే రామప్ప దేవాలయం వద్ద కోతుల బెడద విపరీతంగా ఉటుంది.. ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడే ఉన్న వానర సేనలు ప్రజలను ముప్ప తిప్పలు పెడుతున్నాయి. ఆయనాకి వచ్చిన భక్తుల చేతిలో తినుబండారాలు లాక్కొని వారిపై పడి గాయపరిచిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. అయితే మిస్ పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన విశ్వసుందరీమణుల ఇక్కడికి రానుడడంతో.. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తగు రక్షణ చర్యలు చేపడుతుంది.

ముఖ్యంగా కోతుల బెడద నుండి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందేలో భాగంగానే ఆపరేషన్ మంకీస్ పేరుతో రామప్ప పరిసరాల్లో సంచరిస్తున్న కోతులను వలవేసి పట్టుకొని వాటిని ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే 200లకు పైగా కోతులను పట్టుకొని బోన్ లలో తీసుకెళ్లి ఏటూరునాగారం రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో వదిలేశారు.మరోవైపు తెలంగాణలోని ప్రసిద్ధ ఆలయాలను సందర్శించేందుకు వస్తున్న సుందరిమణులకు పర్యటన అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి ఇష్టమైన వంటకాలతో ప్రత్యేక మెనూను సిద్ధం చేస్తున్నారు. వారిపై చిన్న గీత కూడా పడకుండా కొనసాగుతున్న ఆపరేషన్ మంకీస్‌ను.. రామప్ప ఆలయాని వచ్చిన ప్రతి ఒక్కరిని ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు. వీటిని సురక్షితంగా అక్కడి నుంచి తీసుకెళ్లి దట్టమైన అటవీ ప్రాంతాల్లో వదిలేస్తున్నారు.

# రొటీన్ భిన్నం ఈ డిప్లొమాలు ప్యాకేజింగ్ టెక్నాలజీ



**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

హైదరాబాద్ రామంతపూర్‌లో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్యాకేజింగ్ టెక్నాలజీ కోర్సును ఆఫర్ చేస్తోంది. వస్తువు చెడిపోకుండా, సురక్షితంగా వినియోగదారుడి చేతికి చేరేందుకు దానికి చుట్టూ కల్పించే రక్షణే ప్యాకేజింగ్. మందంగా ఉండే కాగితం మొదలుకుని అట్టపెట్టె, చెక్కతో చేసే ప్యాకేజింగ్ మనకు తెలుసు. ఒక వస్తువు వేడిగా లేదంటే చల్లగా ఉండేందుకు అనువైన ప్యాకేజింగ్ అవసరం. సదరు విషయాలు అన్నింటినీ శాస్త్రీయం బోధించేదే డిప్లొమా ఇన్ ప్యాకేజింగ్ టెక్నాలజీ గ్రామీణ, పేద విద్యార్థులకు ఈ కోర్సు నిజంగా వరమని చెప్పాలి. కోర్సులో భాగంగా ప్యాకేజింగ్ మెటీరియల్ బేసిక్స్, మెథడాలజీ, డిజైన్, అప్లికేషన్ వంటి విషయాలన్నీ బోధిస్తారు. చివరి సెమిస్టర్‌లో సంబంధిత కంపెనీకి పంపి ప్రాక్టికల్‌గా అవగాహన కల్పిస్తారు.

ఉన్నత చదువులు.. ప్యాకేజింగ్ టెక్నాలజీ కోర్సు చేసిన వారు ఈ రంగంలో స్థిరపడాలని లేదు. భవిష్యత్తులో తమ ఆసక్తి మారితే అందుకు అనుగుణంగా కూడా కోర్సులు చేయవచ్చు. ఈసెట్‌లో ర్యాంక్ సాధించి లేటరల్ ఎంట్రీ కింద బీటెక్‌లో చేరవచ్చు. మెకానికల్, ఏరోనాటికల్, ప్రొడక్షన్ ఇంజనీరింగ్ సీఎసఇ, ఐటీ బ్రాంచీల్లో చేరడానికి కూడా ఈ కోర్సు చేసినవారు అర్హులు. ఒకవేళ ఇదే ప్రింటింగ్ టెక్నాలజీ కోర్సులో కొనసాగాలి అనుకుంటే హరియాణా రాష్ట్రం హిస్సార్‌లోని 'గురు జంబేశ్వర్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ' అలాగే 'హర్యానా సెంట్రల్ యూనివర్సిటీ ప్రింటింగ్ అండ్ ప్యాకేజింగ్ టెక్నాలజీ'లో బీటెక్ కోర్సును అందిస్తున్నాయి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ సహకారంతో హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ ప్యాకేజింగ్‌లో ఎమ్మెస్సీ, ఐఐటీ రూర్కీ ప్యాకేజింగ్ టెక్నాలజీలో ఎంటెక్ అందిస్తున్నాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ నేరుగా ప్యాకేజింగ్‌లో సర్టిఫికెట్, పీజీ డిప్లొమా ఆఫర్ చేస్తోంది.

ఉద్యోగ అవకాశాలు.. ప్రొడక్ట్ డెలివరీ(అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలు), ఫుడ్ డెలివరీ(స్విగ్గీ, జొమాటో వంటివి), ఫార్మా ఇండస్ట్రీ సహా ప్యాకేజింగ్ అవసరమైన ప్రతి సంస్థలో వీరికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. ఎలక్ట్రికల్ – ఎలక్ట్రానిక్ గాడ్జెట్ల నుంచి వినియోగదారుడి చెంతకు చేరాల్సిన ప్రతి ప్రొడక్ట్‌కు ప్యాకేజింగ్ అవసరమే. అందుకే ఈ డిప్లొమా చేసిన వారికి నిరుద్యోగం అన్న ప్రసక్తే ఉండదు. నిజానికి డిమాండ్‌కు తగ్గ సరఫరాలేదు అన్నది నిజం కూడా.

# ఫుడ్‌జోన్‌పై నీలినీడలు



**ఫుడ్‌జోన్‌పై నీలినీడలుసంపూర్తిగా ఉన్న ఫుడ్‌జోన్‌కు వెళ్లే రహదారి నాలుగేళ్లుగా కొనసాగుతున్న నిర్మాణపనులు**
**– పరిశ్రమల స్థాపనకు ముందుకురాని వ్యాపారస్తులు – అందుబాటులోకి వస్తే పలువురికి ఉపాధి అవకాశాలు**
**– పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**బెల్లంపల్లి:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలుగేళ్ల క్రితం బెల్లంపల్లికి ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ మంజూరైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒకే ఒక్క ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ మంజూరు కావడం అది జిల్లాలోని బెల్లంపల్లికి కేటాయించడంతో స్థానికులు, జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలుగేళ్ల క్రితం బెల్లంపల్లికి ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ మంజూరైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒకే ఒక్క ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ మంజూరు కావడం అది జిల్లాలోని బెల్లంపల్లికి కేటాయించడంతో స్థానికులు, జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుతో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు పలువురికి ఉపాధి అవకాశాలు, ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశించిన వారికి నిరాశే ఎదురవుతోంది. మంజూరైన నాలుగేళ్లయినా పనులు పూర్తిస్థాయిలో కాకపోవడం, మరో వైపు పరిశ్రమల స్థాపనకు వ్యాపారస్తులు ముందుకు రాకపోవడంతో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌పై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎంతోమంది ఎదురు చూస్తున్నారు. కానీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

– నత్తనడకన నిర్మాణ పనులు గత ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒకే ఒక్క ఫుడ్ ఫ్రాసెసింగ్ జోన్‌ను బెల్లంపల్లిలో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బెల్లంపల్లిలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల వెనకాల సర్వే నంబరు 170లో 350 ఎకరాల స్థలాన్ని సంబంధిత అధికారులు కేటాయించారు. ఈస్థలంలో పరిశ్రమల కోసం రహదారులు, వంతెనలు నాణ్యతతో నిర్మించకపోవడంతో వర్షాకలంలో వరదలకు రహదారులు, వంతెనలు కొట్టుకుపోయాయి. అనంతరం దాదాపు రూ. 50 కోట్ల నిధులతో ఫుడ్ జోన్‌ల ఏర్పాటు చేసే పరిశ్రమల కోసం 100 ఫీట్ల రహదారులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో పాటు వివిధ నిర్మాణ పనులను సైతం చేపట్టారు. పరిశ్రమల కోసం చేసిన పనులే మళ్లీమళ్లీ చేయడంతో నిధులు నీళ్ల పాలు కావడంతో పాటు మరో వైపు సమయం వృధా అయ్యింది. ఫుడ్‌జోన్ ప్రాంతంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రస్తుతం దాదాపు పూర్తి అయ్యింది. ఫుడ్ జోన్‌లో రహదారుల పక్కన డ్రైనేజీలు నిర్మించాల్సి ఉండగా ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు. పరిశ్రమల కోసం నీటి సరఫరా చేయాల్సి ఉంటుంది. పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ జలాల కోసం శుద్ధిచేసే ప్లాంటుతో పాటు ఘన వ్యర్థాల నిర్వహణకు అనువైన షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా ఇప్పటి వరకు ఇందులో ఒక్కపని కూడా పూర్తి కాలేదు. ప్రధాన రహదారికి... సైతం ఇటీవలనే అనుమతులు లభించడంతో ప్రస్తుతం పనులు చేపడుతున్నారు. ఇలా నాలుగేళ్లుగా ఫుడ్‌జోన్‌కు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి.– వ్యవసాయ ఉత్పత్తుల ఆధారంగా... జిల్లాలో రైతులు పండించే పంటల ఉత్పత్తుల ఆధారంగా ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌ను మొదటగా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేశారు. జిల్లాలో ఎక్కువగా రైతులు వరి, పత్తి, పప్పు దినుసులు, మామిడి సాగు చేయడానికి మొగ్గు చూపుతున్నారు. ఈ పంటలకు అనుగుణంగా అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. జిల్లాలో రైతులు ఉత్పత్తి చేసిన పంటలతో స్థానికంగానే ఆహార ఉత్పత్తి జరగనుంది. రైతులు పండించిన పంటలను ఫుడ్‌జోన్‌లో ఏర్పడే పరిశ్రమలకు తరలించి ఆహార ఉత్పత్తులను తయారు చేయాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఫుడ్ జోన్ అందుబాటులోకి రాకపోవడంతో స్థానికంగా పండించిన పంటలను ఇతర రాష్ట్రాలకు, జిల్లాలకు రైతులు తరలిస్తున్నారు. ఫుడ్‌జోన్‌ను త్వరగా అందుబాటులోకి తెస్తే స్థానిక రైతులతో పాటు పక్కనున్న జిల్లా రైతులకు మేలు జరుగుతుంది. ఆసక్తి చూపని వ్యాపారస్తులు.. పట్టణంలో ఏర్పాటు చేసిన ఫుడ్‌జోన్‌లో పరిశ్రమల ఏర్పాటుకు వ్యాపారస్తులు ఆసక్తి చూపడం లేదు. పరిశ్రమల ఏర్పాటు కోసం నాలుగేళ్ల క్రితం ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు సంబంధించి ప్రక్రియ ప్రారంభించినప్పటికీ ఎవరు ముందుకు రావడం లేదు. ఫుడ్ జోన్‌లో రైసుమిల్లులతో పాటు బియ్యం వినియోగించి తయారుచేసే ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలు, పప్పు ధాన్యాల ఉత్పత్తులు, సోయాబీన్, జిన్నింగ్ మిల్లులతో పాటు దాదాపు 36 పరిశ్రమలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ద్వారా పరిశ్రమల కోసం వ్యాపారస్తులకు అవకాశం కల్పించినప్పటికీ ముగ్గురు మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో.. మూడు రకాల కంపెనీల ఏర్పాటుకు వ్యాపారులు ముందుకు వచ్చారు. ఢిల్లీకి సంబంధించిన కంపెనీతో పాటు స్థానికంగా ఉండే ఇద్దరు వ్యాపారులు పరిశ్రమల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఫుడ్‌జోన్‌లో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం నుంచి ఎకరానికి రూ. 40 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అయితే వ్యాపారస్తులు భూమి ధర రెట్టింపు ఉందనే కారణంతో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. అలాగే సంబంధిత అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సైతం ఫుడ్ జోన్‌లో పరిశ్రమల ఏర్పాటు కోసం వ్యాపారస్తులకు ఇప్పటి వరకు అవగాహన కల్పించిన సందర్భం లేదు.



# ఖాళీ కొబ్బరి బొండాలతో.. జర జాగ్రత్త

కొబ్బరిబొండాలు.. ఇవి ఎంత ఆరోగ్యకరమో అందరికీ తెలుసు. అయితే.. అవి తాగిపడేసిన తర్వాత వాటిని దేనికైనా ఉపయోగించుకోకపోతే అవి ప్రమాదరంగా మారే ప్రమాదం ఉంది. ప్రధానంగా ఆ బోండాల్లోకి నీరు చేరి దోమలు, ఈగలు వ్యాప్తి చెంది వివిధ అంటు రోగాలకు దారితీస్తున్నాయి. వేసవి కాలం వచ్చిందంటే కొబ్బరి బొండాం నీళ్లు తాగేందుకు చాలా మంది ఇష్టపడుతుంటారు. తాగి పడేసిన కొబ్బరి బొండాలతో ప్రమాదం పొంచి ఉందని తెలియడం లేదు. ఖాళీ బొండాలను రోడ్డుపక్కన, ఇంటి పరిసరాల్లో పడేస్తే వాటిల్లో లార్వా వృద్ధి చెంది డెంగీ దోమలుగా రూపాంతరం చెందుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. తాగి పడేసిన కొబ్బరి బొండాలు, తాగిన ప్లాస్టిక్ టీ గ్లాసులను సంచుల్లో కట్టి జనావాసాలకు దూరంగా పడేయాలి. కానీ వ్యాపారులు ఇదేమీ పట్టించుకోకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని వైద్యులు అంటున్నారు.డంపింగ్‌కు నిలయాలు వారాంతపు సంతలు..వారాంతపు సంతలు చెత్త డంపింగ్‌కు నిలయాలుగా మారుతున్నాయి. బాలానగర్, ఓల్డుబోయినపల్లిలో వారాంతపు సంతలు ముగిశాక వ్యాపారులు చెత్తను అక్కడే పడేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓల్డుబోయినపల్లి బ్యాంక్ కాలనీ, మల్లికార్జున నగర్, ఎల్బీనగర్, హస్మత్‌పేట, సమతానగర్ , బాలానగర్ డివిజన్ వినాయకనగర్, రాజీవ్‌గాంధీనగర్, ప్రశాంతినగర్ ఏరియాల్లో వారాంతపు సంతలు నిర్వహిస్తున్నారు. బాలానగర్ ప్రధాన రహదారి వెంట ఫుట్‌పాత్‌పై కొందరు కొబ్బరి బొండాలు, టైరు పంక్చర్ షాపులు, మధ్యాహ్న భోజనం దుకాణాలను నిర్వహిస్తున్నారు. చీకటి పడగానే ఖాళీ కొబ్బరి బొండాలు, తిన్న పేపర్ ప్లేట్లు, గ్లాసులు అక్కడే వదిలేస్తున్నారు.ఐడీపీఎల్ ఫుట్‌పాత్‌పై చెత్తా చెదారం, ఖాళీ కొబ్బరి బొండాలు వేస్తున్నారు. నడవ లేకపోతున్నాం. ఫుట్‌పాత్‌పై చెత్తాచెదారం వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. వారంలో రెండు రోజులు దోమల మందు పిచికారీ చేస్తున్నాం. వారంలో రెండు రోజులు దోమల మందు పిచికారీ చేస్తున్నాం. లార్వా వృద్ధి చెందకుండా చర్యలు తీసుకుంటున్నాం. వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి.

## ఒక్కసారి పెడితే.. వారం రోజులు తాగే చారు మీకు తెలుసా..



ఈ విధంగా టమాట రసం తయారు చేసుకొంటే.. దాదాపు వారం రోజుల వరకు అవి పాడవవు. ఫ్రిజ్‌లో పెట్టకున్నా.. ఎప్పుడు కావాలంటే.. అప్పుడు వేడి చేసుకొని ఈ చారును అన్నంలో కలుపు కోవచ్చు. చాలా మందికి చారు అన్నం అంటే అమితంగా ఇష్ట పడతారు. చారులో రకాలుంటాయి. కానీ టమాట చారు ఇలా పెట్టారంటే.. వారం రోజులు పాడవకుండా ఉంటాయి. అది ఎలాగంటే.. ముందుగా గిన్నె తీసుకొని.. అందులో నాలుగు టమాటాలు వేయండి. కొద్దిగా కల్లు ఉప్పు లేదా సాల్ట్ వేయండి.

అలాగే కొద్దిగా చింతపండు వేయండి ఈ మిశ్రమాన్ని గిన్నెలో వేసి ఉంచి.. పప్పు గుత్తెతో బాగా మెదపాలి. ఆ తర్వాత గిన్నెలో ఎంత కావాలో అన్ని నీళ్లు పోయాలి.

కొద్దిగా బెల్లం ముక్క లేదా స్పూన్ పంచదార వేయాలి.

అనంతరం ఈ గిన్నెను పక్కన పెట్టండి.

ముందుగా వెల్లుల్లి పాయలు గుప్పెడు తీసుకోండి.. వాటిని రోటిలో వేసి చితక్కొట్టేయండి.

కరివేపాకు నాలుగు రెమ్మలు తీసుకోండి.. దూసి పక్కన పెట్టుకొండి.

పొయ్యి మీద బాండి పెట్టి.. సన్న సెగ మీద ఉంచాలి. వేడి సెగ తగిలిన తర్వాత.. ఒక స్పూన్ నెయ్యి వేసి.. ఆ వెంటనే అందులో కొద్దిగా నూనె వేయాలి. ఇది కాగిన తర్వాత..

చితక్కొట్టి పక్కన పెట్టిన వెల్లుల్లి రెబ్బలు వేయాలి. ఇవి బాగా వేగాలి.. అంటే ఎర్రగా వేగాల్సి ఉంది. ఆ తర్వాత అందులో కొద్దిగా ఆవాలు, జీలకర్ర, మెంతులు వేయాలి. అవి వేగిన తర్వాత రెండు ఎండు మిరప కాయలు గిల్లి వాటిని ఆ తాళింపులో వేయాలి. అలాగే దూసి ఉంచిన కరివేపాకు రెమ్మలు సైతం ఈ తాళింపులో వేయాల్సి ఉంది.

ఈ మొత్తం మిశ్రమాన్ని గరిటతో తిప్పాలి. ఈ సందర్భంగా ఈ తాళింపు.. మంచి సువాసన వస్తుంది.

అనంతరం ఈ మొత్తాన్ని చారు కలిపిన గిన్నెలో వేసి.. పొయ్యి మీద ఉంచాలి. దాదాపు అర గంట నుంచి 40 నిమిషాల పాటు సన్న సెగ మీద ఈ చారు గిన్నెను మరగించాలి. ఆ తర్వాత ఈ చారు గిన్నెను పొయ్యి మీద నుంచి దించివేయాలి. పొయ్యి మీద నుంచి చారు గిన్నెను దించే కొద్ది నిమిషాల ముందు సన్నగా తరిగిన కొద్దిగా కొత్తిమీర వేస్తే.. చారు చాలా టేస్ట్‌గా ఉండమే కాదు.. మంచి వాసనతో గుమగుమలాడతాయి. చారులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతారు. ఆవాలు, మెంతులు, జీలకర్ర, వెల్లుల్లి, కరివేపాకులో ఔషధ గుణాలు పుష్కలమన్న సంగతి అందరికి తెలిసిందే. ఇవి శరీరంలోని దోషాలను తొలగిస్తాయని పెద్దలు సైతం పేర్కొంటారు.

## ఈ సూప్‌తో మీ శ్శరీరంలో కొన్ని భాగాలకు ఊహించని శక్తి పక్కా

వంకాయ సూప్ తాగడం వల్ల అనేక లాభాలున్నాయి. వీటిలో ఫైబర్ ఉంటుంది. ఇవి తాగడం వల్ల వ్యాధి నిరోధకత పెరుగుతోంది. ఫైబర్ కూడా ఉంటుంది. ఈ సూప్‌ను ఇంటి వద్దే తయారు చేసుకోవచ్చు.సూప్‌ల్లో చాలా రకాలుంటాయి. వాటిలో ఒకటి వంకాయ సూప్. ఇది తయారు చేసుకొంటే సాధారణంగా ఉంటుంది. కానీ ఈ సూప్ తయారు చేసే క్రమంలో కొన్ని కూరగాయాలను కలిపితే.. అది మరింత రుచికరంగా ఉంటుంది.

కావాల్సిన పదార్థాలు..

వంకాయలు (మీడియం సైజ్): 2

టొమాటోలు (ముక్కలుగా కట్ చేసినవి): 2

ఉల్లిపాయ (సన్నగా తరిగినవి): 1

వెల్లుల్లి (తరిగినవి): 3 నుంచి 4 రెబ్బలు

క్యారెట్ (చిన్న ముక్కలుగా తరగాలి): 1

ఉప్పు: రుచికి సరిపడా వేసుకోవాల్సి ఉంటుంది

మిరియాల పొడి: 1/2 టీ స్పూన్

జీలకర్ర పొడి (రుచి కోసం) : 1/4 టీ స్పఊన్

ఆలివ్ ఆయిల్ లేదా వెన్న పూస: 1 టేబుల్ స్పూన్

కొబ్బరి పాలు : 2 టేబుల్ స్పూన్లు

నీరు లేదా వెజిటబుల్ స్టాక్: 3 నుంచి 4 కప్పులు

కొత్తిమీర: కొద్దిగా.. అంతా పూర్తయిన తర్వాత కొద్దిగా వేయాలి

సూప్ ఇలా తయారు..

వంకాయలను సిద్ధం చేయండి. వాటిని శు భ్రంగా కడగాలి. తర్వాత సన్నగా కట్ చేసి.. ఓవెన్‌లో 200 డిగ్రీ సెంటిగ్రేట్ వద్ద 20 నుంచి 25 నిమిషాలు గ్రిల్ చేయాలి. లేదా గ్యాస్ మీద కాల్చాలి. ఇలా చేయడం వల్ల వంకాయలకు స్మోకీ రుచి వస్తుంది. అంతేకాదు. ఇది సూప్‌కు ప్రత్యేక రుచిని ఇస్తుంది. కాల్చిన తర్వాత చర్మాన్ని తీసేసి.. గుజ్జును ఒక గిన్నెలో ఉంచాలి.



కూరగాయలను వేయించాలి..ఒక పాన్‌లో ఆలివ్ ఆయిల్ లేదా వెన్న వేసి..వెల్లుల్లి, ఉల్లిపాయలను లేత గోధుమ రంగు వచ్చే వరకు వేయించాలి. ఇది సూప్ రుచికి మరింత దోహదం చేస్తోంది. ఇక టొమాటోలు, క్యారెట్‌లు వేసి 5 నిమిషాలు ఆవిరిపై ఉంచండి.

సూప్ ఉడకబెట్టాలి:కాల్చిన వంకాయ గుజ్జును పాన్‌లో వేసి.. 3 నుంచి 4 కప్పుల నీరు లేదా వెజిటబుల్ స్టాక్ జోడించండి. ఉప్పు, మిరాయల పొడితోపాటు జీలకర్ర పొడి వేసి.. మీడియం మంట సెగపై 15 నుంచి 20 నిమిషాలు ఉడకనివ్వాలి. కూరగాయలు మెత్తబడిన తర్వాత గ్యాస్ మంటను ఆపండి.

మెత్తగా చేయాలి:ఈ మొత్తం మిశ్రమాన్ని చల్లారిన తర్వాత.. గ్రైండర్‌లో వేసి మెత్తగా చేయాలి. రుచి కోసం 2 టేబుల్ స్పూన్లు తాజాగా కొబ్బరి పాలు వాటిలో వేయండి. ఇది మంచి రుచిని ఇస్తుంది.

అనంతరం వడ్డించుకోవడమే..వేడిగా ఉన్న సూప్‌ను గిన్నెలో పోసి.. కొత్తిమీర వేసుకోవాలి. గార్లిక్ బ్రెడ్ లేదా క్రౌటన్స్‌తో సర్వ్ చేస్తే మరింత రుచిగా ఉంటుంది.

రుచి కోసం ఈ టిప్స్ ఫాలో క్వాలి..

## లేబీ పేరులో ట్విస్ట్.. అసలు విషయం తెలిస్తే షాకవుతారు..



మనలో జిలేజీ అంటే ఇష్టం లేని వారుండరు. అయితే... దీనికి మరోపేరు ఉందని చాలామందికి తెలియదు. దీనికి శతాబ్దాల క్రితమే మరో పేరుతో పిలిచేవారు. అసలు దాని పేరు ఏంటో.. ఆ పేరు పోయి జిలేజీగా ఎలా మారిపోయిందో.. ఇట్లాంటి వివరాలన్నీ ఈ కథనంలో తెలుపుకుందాం పదండి మరి... జిలేబీ పేరులో ట్విస్ట్.. అసలు విషయం తెలిస్తే షాకవుతారు.. కితాబ్ అల్ – తబిఖ్ (10వ శతాబ్ది), నియామత్ – నామా (13వ శతాబ్ది) వంటి గ్రంథాల్లో 'జలాబియా' అనే మిఠాయి ప్రస్తావన ఉంది. ఈ వంటకాన్ని గోధుమ పిండి, కోడిగుడ్లు, పాలు కలిపిన పిండిో పునుగులు వేగించి పంచదార పాకంలో ముంచి తయారు చేసేవారు.ఈ జలాబియా మనదేశానికి వచ్చేసరికే దక్షిణాదిలో ఇమ్మర్తి అనే వంటకం ఉంది! ఇమ్మర్తిని రెండు రకాలుగా చేసేవారు. దూదిలా రుబ్బిన మినప్పిండిని జంతికల మాదిరిగా వత్తి నూనెలో వేగించి, పాకంలో ముంచిన ఇమ్మర్తులు ఒకరకం కాగా, గోధుమపిండి, పెరుగు, నెయ్యి కలిపి జంతికలు వండి పాకంలో ముంచిన ఇమ్మర్తులు మరోరకం. ఆయుర్వేద గ్రంథాలు ఈ ఇమ్మర్తిని కుండలిని అని పేర్కొన్నాయి.జలాబియా ప్రాచుర్యంలోకి రావటంతో గోధుమపిండితో చేసిన ఇమ్మర్తిని 'జలేబీ' అని భారతీయులు పిల్చుకున్నారు. నిజానికి పర్షియన్ల జలాబియాకీ, భారతీయ జలేబీకీ తయారీలో గానీ, రంగు, రుచి, వాసన, ఆకారంలో గానీ అసలు పోలికే లేదు. అయినా, ఆహార చరిత్రకారులు జలేబీ పర్షియన్ల నుండే వచ్చిందని రాశారు. పేరు మాత్రమే స్వీకరించారు గానీ వంటకం మూలాలు పూర్తిగా భారతీయమైనవే! ఈ జలేబీ తెలుగువాళ్ల నోట జిలేబీగా మారింది.మహమ్మదీయుల పాలనలో మన భక్ష్యాలకు ప్రభువుల పేర్లు పెట్టడం పరిపాటిగా ఉండేది. మినప్పిండితో చేసిన ఇమ్మర్తిని తెలుగువాళ్లు జహంగీరు పేరుతో 'జాంగరీ' అన్నారు. ఉత్తరాదివాళ్లు జాంగరీని 'ఉరద్ కీ జలేబీ' అనే పిలుస్తారు నేటికీ! అక్బర్ పాదుషా పేరుతో ఏర్పడిన 'బాదుషా' కూడా అలాంటిదే! 1856 – 62లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ చార్లెస్ కానింగ్ భార్య పేరుతో బెంగాలీలు ఒక స్వీటుకి 'లేడీకెనీ' అనే పేరు పెట్టారు. అందువల్ల, ఇమ్మర్తి / కుండలిని వంటకాన్ని 'జలేబీ'గా పిలవడంలో ఆశ్చర్యం లేదు.జిలేబీ పిండిని తయారు చేసేటప్పుడు గోధుమపిండిలో సగం పుల్లపెరుగు, పెరుగులో సగం నెయ్యి కలిపి బాగా నానబెడతారు. పెరుగులోని మంచి బ్యాక్టీరియా వలన ఇది ప్రోబయాటిక్‌గా మారుతుంది. అయితే, వేడి నూనెలో వేయించేసరికి ఈ బ్యాక్టీరియా నశించినా, పెరుగువల్ల వచ్చే క్యాల్షియంలాంటి పోషకాలు మాత్రం జిలేబీలో మిగిలిపోతాయి. జిలేబీని పెరుగుతో తింటే కోల్పోయిన ప్రోబయాటిక్ గుణాలు సంపూర్ణంగా అందు తాయి. అమీబియాసిస్, అతిసారం, కలరా, అసిడిటీ వంటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగిస్తుంది. జిలేబీని ఉత్తరాది ప్రజలు ఉదయాన్నే పెరుగుతో తినడం శాస్త్రీయమే! జిలేబీని నూనెలో వేగించేటప్పుడు పెరుగులోని అమైనో యాసిడ్లు, గోధుమ పిండిలోని చక్కెర పదార్థాలు పరస్పరం రసాయన చర్య (మైలార్డ్ రియాక్షన్)కు లోనై జిలేబీ కాషాయ రంగులోకి మారుతుంది, కర కరగా అవుతాయి. వేడి పాకంలో ముంచిన తరువాత కూడా ఈ రియాక్షన్ కొనసాగుతుంది. అందుకే, జిలేబీని తగినంత రంగు రాగానే తీసేయాలి. మరీ నల్లగా మాడితే ఎక్రిలమైడ్ అనే హానికర రసాయనం ఉత్పత్తి అవుతుంది. ఉత్తరాదిలో నల్లగా మాడిన జిలేబీని 'కాలా జిలేబీ' అంటారు. ఇది హానికరమైన వంటకమే! ఆయుర్వేద గ్రంథాల్లో జిలేబీ గురించి ఇలా ఉంది.

## వేసవిలో ఫుడ్ పాయిజనింగ్ ఎందుకు జరుగుతుంది.. కారణం ఏమిటో తెలుసా..

వేసవి కాలంలో తరచుగా ప్రజలు ఫుడ్ పాయిజనింగ్‌కు గురవుతారు. అయితే, ఇలా ఎందుకు జరుగుతుంది? వేసవి కాలంలో ఫుడ్ పాయిజనింగ్ కేసులు ఎందుకు పెరుగుతాయి? దానిని నివారించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఫుడ్ పాయిజనింగ్ సమస్య చాలా సాధారణం. అయితే, వేసవి కాలంలో కొన్నిసార్లు ఫుడ్ పాయిజనింగ్ తీవ్రమైన సమస్యగా మారుతుంది. ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి వస్తుంది. నిజానికి, వేసవి కాలంలో ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ ఆహారం, నీటిలో హానికరమైన బ్యాక్టీరియా, సూక్ష్మక్రిములు ఏర్పడతాయి. అలాంటి ఫుడ్‌ను మనం తీసుకోవడం వల్ల వేసవిలో ఫుడ్ పాయిజనింగ్ కేసులు ఎక్కువ అవుతాయి. ఫుడ్ పాయిజనింగ్ జరిగినప్పుడు ప్రజలు తరచుగా కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి అవాంతర సమస్యలను ఎదుర్కొంటారు. ఈ లక్షణాలు సాధారణంగా కలుషితమైన ఆహారాన్ని తినడం వల్ల జరుగుతుంది. ఇది ఏ వయసు వారినైన ప్రభావితం చేసే సమస్య. దీని తీవ్రత కూడా ఆ వ్యక్తి రోగనిరోధక శక్తిపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.వేసవిలో ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా, ఆహారంలో ఉండే బ్యాక్టీరియా చాలా వేగంగా పెరుగుతుంది. చల్లని ఉష్ణోగ్రతలలో క్రియారహితంగా ఉండే బాక్టీరియా వేడికి గురైనప్పుడు చురుకుగా మారుతుంది. వాటి సంఖ్య వేగంగా పెరుగుతుంది. దీనివల్ల ఆహారం త్వరగా చెడిపోతుంది. అందుకే వేసవిలో కొద్దిసేపు బయట ఉంచిన తాజా ఆహారం కూడా త్వరగా కలుషితమై ఫుడ్ పాయిజనింగ్‌కు దారితీస్తుంది. చాలా సార్లు తాజా ఆహారం తిన్న తర్వాత కూడా ఫుడ్ పాయిజనింగ్ జరుగుతుంది. దీనికి అతి పెద్ద కారణం ఏమిటంటే, వేసవిలో కడుపులో బ్యాక్టీరియా పెరగడానికి అనుకూలమైన పరిస్థితులు ఉంటాయి. అందుకే వేసవి రోజుల్లో సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలని, అతిగా తినకుండా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తారు.

ఆహార విషం లక్షణాలు.. ఆహారం తిన్న కొన్ని గంటల తర్వాత ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు కనిపిస్తాయి. అత్యంత సాధారణ లక్షణాలు వికారం, వాంతులు, విరోచనాలు. దీనితో పాటు తీవ్రమైన కడుపు నొప్పి, తిమ్మిరి, తేలికపాటి జ్వరం, బలహీనత, తలనొప్పి కూడా వస్తుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..నిపుణుల అభిప్రాయం ప్రకారం, వేసవి రోజుల్లో తాజా ఆహారాన్ని తినండి.

మిగిలిపోయిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రత వద్ద రిఫ్రిజిరేటర్‌లో ఉంచండి

ఏ ఆహారాన్ని తెరిచి ఉంచవద్దు.. ఏదైనా ఆహారం కొంచెం చెడిపోయిన వాసన వస్తుందని మీకు అనిపించినా దానిని తినవద్దు

ఎల్లప్పుడూ తేలికైన ఆహారం తినండి.. అతిగా తినడం మానుకోండి

రోజంతా కనీసం 2.5 – 3 లీటర్ల నీరు తాగాలి.. ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని చాలా తక్కువ పరిమాణంలో తీసుకోండి

సమతుల్య ఆహారం తీసుకోండి.



## కాకరకాయను వీటితో కలిపి తింటే విషపూరితంగా మారుతుంది..



కాకరకాయతో తినకూడని ఆహారాలు: కాకరకాయలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కానీ, ఇది చేదుగా ఉండటం వల్ల కేవలం తక్కువ మంది మాత్రమే వీటిని తీనడానికి ఇష్టపడతారు. కాకరకాయను రోజూ తింటే అనేక వ్యాధులు దూరం అవుతాయి. మధుమేహ రోగులకు కాకరకాయ ఒక దివ్యౌషధం లాంటిది. దీన్ని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ స్థాయి నియంత్రణలో ఉంటుంది. కాకరకాయ తినడం వల్ల మలబద్ధకం, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలు కూడా రావు. కానీ, కొన్నిసార్లు కాకరకాయతో కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల కూడా మన ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పెరుగు.. కాకరకాయ తిన్న తర్వాత పొరపాటున కూడా పెరుగు, మజ్జిగ తీసుకోకూడదు. ఎందుకంటే పెరుగు, మజ్జిగలో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కాకరకాయ పోషకాలతో కలిపితే చర్మంపై దద్దుర్లు, దురదకు కారణమవుతుంది.పాలు.. కాకరకాయ, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదు. కాకరకాయలో ఉండే సమ్మేళనాలు పాలలో ఉండే ప్రోటీన్లతో చర్య జరపగలవు. రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల మలబద్ధకం, నొప్పి, కడుపులో మంట వంటి సమస్యలు వస్తాయి.మామిడి..మామిడికాయను ఎప్పుడూ కాకరకాయతో కలిపి తినకూడదు. ఇది మన ఆరోగ్యానికి చాలా హానికరం అని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల వాంతులు, కడుపులో చికాకు, గ్యాస్ సమస్యలు కూడా వస్తాయి.లేడీఫింగర్...కాకరకాయ, లేడీఫింగర్ రెండూ జీర్ణం కావడానికి సమయం పడుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు ఈ రెండు వస్తువులను కలిపి తింటే అది మీ కడుపుని ఇబ్బంది పెడుతుంది. దీని కారణంగా మీరు మలబద్ధకం, కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు.

## ఆస్తమాకు కారణాలు ఏమిటి.. ఈ లక్షణాలను తేలికగా తీసుకోకండి..

ఉబ్బసం ఒక తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధి. దాని గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే 6వ తేదిన అంటే ఈ రోజు ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని జరుపుకుంటారు. అయితే, అసలు ఆస్తమాకు కారణాలు ఏమిటి? వీటి లక్షణాలు ఎలా ఉంటాయి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఉబ్బసం అనేది వాయుమార్గాల వాపు. సంకుచితం వల్ల కలిగే దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి. ఈ వ్యాధి కారణంగా శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. ఈ వ్యాధి గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే నెల మొదటి మంగళవారం ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఈ దినోత్సవాన్ని మే 6న జరుపుకుంటున్నారు. అయితే, అసలు ఆస్తమా కారణాలు ఏమిటి? ఈ వ్యాధి లక్షణాలు ఏంటి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఆస్తమాకు కారణాలు ఏమిటి?

1) అలెర్జీలు

కొంతమందికి ఇతరులకన్నా అలెర్జీలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దుమ్ము కణాలు, పెంపుడు జంతువుల వెంట్రుకలు, బూజు వంటి అలెర్జీ కారకాలు ఆస్తమాను ప్రేరేపిస్తాయి.

2) కుటుంబం నుండి

మీ తల్లిదండ్రుల్లో ఒకరికి ఆస్తమా ఉంటే మూడు నుండి ఆరు రెట్లు ఎక్కువగా మీకు ఆస్తమా వచ్చే అవకాశం ఉంది.

3) ధూమపానం

సిగరెట్ పొగ వాయుమార్గాలను చికాకుపెడుతుంది. ధూమపానం చేసేవారికి ఆస్తమా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా, గర్భధారణ



సమయంలో ధూమపానం చేసిన తల్లులు కూడా ఆస్తమాతో బాధపడే అవకాశం ఉంది.

4) వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఉన్న కొంతమంది పిల్లలు పెద్దయ్యాక ఉబ్బసంతో బాధపడే అవకాశం ఉంది.

# ఇస్లామిక్ బోధన ల లో ఉగ్రవాదానికి చోటు లేదు

- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి.
- వాక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేక సభలకు తాత్కాలిక విరామం తెలిపిన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 9 / అక్షరం న్యూస్ –:

భారత్ – పాక్ సరిహద్దు ఉద్రిక్త పై ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆందోళన వ్యక్తం చేస్తూ దేశ రక్షణకు అవసరమైన చర్యలకు మద్దతు ఇస్తున్నట్లు తెలుపుతూ ఉగ్రవాదం పౌరుల హత్యలను ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారని నయం ఖురేషి పేర్కొన్నారు. అదేవిధంగా వాక్ఫ బోర్డు సవరణ చేసిన నల్ల చట్టానికి వ్యతిరేకంగా చేపడుతున్న బహిరంగ సభలను ఈ నెల అనగా మే 16 వరకు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు బహిరంగ సభలను మరియు కార్యక్రమాలను వాయిదా వేశారని ఇండోర్ ఈవెంట్లు యధావిధిగా కొనసాగుతాయని నయం ఖురేషి ఒక పకటనలో తెలిపారు.

## పత్రిక స్వేచ్ఛపై దాడి తగదు..

### జర్నలిస్టులపై భౌతిక దాడులు చేయడం దుర్మార్గపు చర్య..ఏఐఎస్ఎఫ్




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం : పత్రికా స్వేచ్ఛను హరించడం తగదని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి నివాసంలో చొరబడి సోదాలు చేయడం పత్రిక స్వేచ్ఛను హరించడమే అన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కేస్తారా అని అయన ప్రశ్నించారు.వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే కాకుండా ముమ్మాటికీ పత్రిక స్వేచ్ఛపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని అన్నారు. ప్రజా సమస్యలు ను వెలిగేత్తి చాటడంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో, జర్నలిస్టులు తమ వంతు పాత్రను పోషిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై నిరంతరం వారు గొంతుకుని వినిపిస్తూ, ప్రజల పక్షాన నిలబడుతున్నాజర్నలిస్టులపై భౌతిక దాడులు చేయడం దుర్మార్గపు చర్యని ఆయన విమర్శించారు.పత్రిక స్వేచ్ఛపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే భావించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల గొంతుక గా నిలుస్తున్న పత్రికలపై ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం రాజ్యాంగ హక్కులను కాలరాచే విధంగా ప్రభుత్వాలు ఉన్నాయన్నారు.పత్రికలు రాసే వాస్తవాలను కొన్నిసార్లు ప్రభుత్వాలు జీర్ణించుకోలేక ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపే క్రమంలో ఆ తప్పిదాలు ఎక్కడ బయటపడతాయేమోనని భయంతో వారిని ఒత్తిడికి గురి చేసే సత్యాలు రాయకుండా పత్రిక స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తున్నారు అన్నారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగితే జర్నలిస్ట్ యూనియన్లన్నీ ఒక తాటిపైకి వచ్చి పోరాడాలని ఆయన కోరారు.జర్నలిస్టులు చేసే పోరాటంలో ఏఐఎస్ఎఫ్ గా సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని. వారితోపాటు బహుముఖ పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. జర్నలిస్ట్ పై జరుగుతున్న దాడులను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు అందరూ ముక్తకంఠంతో ఖండించాలని రామకృష్ణ కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్ , మనోజ్ గోపి పవన్ నరేందర్ తదితలుపు పాల్గొన్నారు..

# పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే హేయ చర్యలు, జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యాన్ని తుంచే ప్రయత్నమే.






### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 9 / అక్షరం న్యూస్ –: ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఇటీవల జరిగిన హింసాత్మక దాడిని తీవ్రంగా ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో స్థానిక జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ ( జె బి పీ ) తరపున పాల్గొన యెర్రా కామేష్ మాట్లాడుతూ

ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలాధారంగా నిలిచే నాలుగు స్తంభాల్లో పత్రికా రంగం ఒకటని, జర్నలిస్టులు అనేవారు కేవలం వార్తలు రాయడమే కాదు ◌ వారు సామాజిక మార్పుకు మార్గదర్శకులు, చీకటిలో వెలుగులూరే దీపస్తంభాలు. వారు ప్రజల ఆకాంక్షలకు ప్రతినిధులు. అలాంటి జర్నలిస్టులపై దాడి జరగడం అనేది, ఒక వ్యక్తిపై దాడి కాదు ◌ అది మాటల స్వేచ్ఛపై దాడి, నిజం తేలిపోవడానికి చేసే ప్రయత్నాలపై దాడి, ప్రజాస్వామ్య భవితవ్యంపై దాడని,ఇలాంటి దాడులు దేశంలోని విలువలపై దాడిగా భావించాలని,ప్రజల సమస్యలు,ప్రభుత్వ వైఖరులపై ప్రశ్నలు వేయడం జర్నలిస్టుల బాధ్యత.అలాంటి గొప్ప సేవ చేసే వారి పట్ల జాగ్రత్త లేకపోతే సమాజం చీకట్లోకి జారిపోతుంది. ధైర్యంగా నిజాన్ని వెలుగులోకి తెస్తున్న పత్రికా వేత్తల్ని భయపెట్టే ప్రయత్నాలు ఎప్పుడూ విఫలమవుతాయి. జేబీపీ పార్టీ తరపున జర్నలిస్టుల ఈ న్యాయ పోరాటానికి మేము అండగా నిలుస్తున్నామని,పత్రికా స్వేచ్ఛ కోసం పోరాడే ప్రతి పత్రికా ఉద్యోగికి మా సంఘీభావం. ఈ తరహా దాడులను ప్రజాస్వామ్యవాదులు తిప్పి కొట్టాలి, ఇటువంటి ఘటనలపై విచారించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఊహించడానికి, ఆలోచించడానికి,వ్యక్తీకరించడానికి హక్కు కలిగి ఉన్నట్లే, జర్నలిస్టులకు కూడా ప్రశ్నించే హక్కు ఉందని, పత్రికా రంగాన్ని రక్షించుకోవడం,జర్నలిస్టులకు అండగా నిలవడం అనేది ప్రజాస్వామ్య పరిరక్షణలో మన అందరి సమిష్టి బాధ్యత అని,జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రజల హక్కుల కోసం, పత్రికా స్వేచ్ఛ కోసం, న్యాయ పరిరక్షణ కోసం మా గళం ఎప్పుడూ మార్మోగుతూనే ఉంటుందని తెలిపారు.

## కేటిఆర్ కి వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సీతారాములు ఘన స్వాగతం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 9/ వైరా (అక్షరంన్యూస్)

టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ ఐటీ శాఖామాత్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీ ఆర్)కు తల్లాడ ప్రజానీకం ఘన స్వాగతం పలికింది. డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు కాంస్య విగ్రహా విష్కరణకు తల్లాడ విచ్చేసిన కేటీఆర్ కు వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ఘన స్వాగతం పలికారు.



# ఏన్కూర్ లో బడిబాటలో పిటిఎం సమావేశం..



ఏన్కూర్ లో బడిబాటలో భాగంగా ప్రతి శుక్రవారం గ్రామాలలో పిటిఎం సమావేశం నిర్వహించవలసి ఉన్నది దానిలో భాగంగా గ్రామస్తుల సమక్షంలో వీటి ఏం సమావేశం నిర్వహించడం జరిగిందని స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాలలో అనుభవజ్ఞులైన క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారని, విశాలమైన ఆట స్థలము సకల సదుపాయాలు గల తరగతి గదులతో డిజిటల్ విద్యాబోధన, పాఠశాలకు దూర ప్రాంతాల నుండి వచ్చు విద్యార్థులకు ట్రావెలింగ్ అలవెన్స్, ప్రతినెల ఆర్బిఎస్కే, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, పాఠశాలలో గణిత మరియు సైన్సు ప్రయోగశాలలు , గ్రంథాలయ సౌకర్యం ఉన్నాయని, బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ కొరకు కరాటే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని ,ప్రత్యేక తరగతులు ,వ్యక్తిగత శ్రద్ధ ఉంటుందని, పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించబడుతుందని, ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ కొరకు శిక్షణ ఇవ్వబడుతుందని, స్వచ్ఛంద సంస్థల ద్వారా దూర ప్రాంత విద్యార్థులకు సైకిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం ,వారానికి మూడు కోడి గుడ్లు ,రాగిజావ ,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటి పుస్తకాలు ,ఉచిత దుస్తులు అందించబడతాయని తెలిపారు. గత సంవత్సరం ఎస్ఎస్సి లో మా విద్యార్థుల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపారని 400 మార్కులు దాటిన విద్యార్థులు 27 మంది ఉన్నారని ,12 మందికి వివిధ సబ్జెక్టులలో ఏ వన్ గ్రేడ్లు వచ్చాయని తెలిపారు. కావున విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరావు, ప్రేమానందం, హుస్సేన్ ,సిఆర్పి కృష్ణ ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్య...

- ఏపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కదం తొక్కిన జర్నలిస్ట్‌లు..
- సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై దాడిని ముక్తకంఠంతో ఖండించిన జర్నలిస్ట్ యూనియన్‌లు.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 9( అక్షరంన్యూస్)

జర్నలిస్ట్ ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్యని, సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యానికి పాల్పడటాన్ని ఖండిస్తూ జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో నిరసనను వ్యక్తం చేశాయి. ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో జర్నలిస్ట్‌లను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందని విమర్శించారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడిని ఖండిస్తూ శుక్రవారం జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జెడ్పీకార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛపై, జర్నలిస్ట్‌లపై ప్రభుత్వాల తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు ప్రసంగించారు.







### జర్నలిజంపై ముప్పేటదాడి..

టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థపై తెలుగు రాష్ట్రాల్లో దాడి జరుగుతోందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారికి అనుకూలంగా మాత్రమే వార్తలు రాయాలని పత్రికలు, విలేకరులు, ఎడిటర్ల పై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంట్లోకి పోలీసులు అక్రమంగా జొరబడటం శోచనీయమన్నారు. ఎడిటర్‌కే రక్షణ లేనప్పుడు సామాన్య జర్నలిస్టు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్ట్ వ్యవస్థకు సంకెళ్లు వేయాలని చూస్తున్న పాలక వర్గాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి దాడులను టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖండిస్తోందన్నారు.

### మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారు..

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో జర్నలిస్ట్‌లపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. తమకు అనుకూలమైన వార్తలు ప్రచురించని పత్రికలు, ఛానల్స్‌పై రాజ్యాధికారాన్ని ఉపయోగించి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ దాడులను యావత్తు జర్నలిస్ట్ సమాజం ఖండిస్తోందని తెలిపారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మీడియా వర్గాలపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి హాస్యాస్పదం..

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. మీడియా స్వేచ్ఛమీద, వ్యక్తిగత స్వేచ్ఛ మీద దాడులు కొనసాగుతున్నాయన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై కక్షపూరిత వైఖరితో, అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దాడి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనిని టీడబ్ల్యూజేఎఫ్ ఖండిస్తోందన్నారు. ధనుంజయ్‌రెడ్డి ఏమైనా నేరాలు చేశారా.. అటువంటివి ఏమీ లేకుండా కేవలం జర్నలిస్ట్‌లను బెదిరించాలి.. వారిని అనుకూలంగా మలచుకోవాలనే వైఖరితో భయభ్రాంతులకు గరి చేయడం కోసం ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. అక్కడ ఉన్న జర్నలిస్ట్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వాస్తవాలు రాసిన జర్నలిస్ట్‌లపై ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, బాధ్యులు గుద్దేటి రమేష్, కొరకొప్పుల రాంబాబు, యలమందల జగదీష్, టీఎస్ చక్రవర్తి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నగర అధ్యక్షుడు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, బాధ్యులు మోహిద్దీన్, శివానంద, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, కూరాకుల గోపి, వేగినాటి మాధవరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,మధుశ్రీ, సాక్షి ఎడిషన్ ఇంచార్జి కేశవ్, బ్రాంచిమేనేజర్ మోహన్‌క్రిష్ణ, సాక్షిటీవీ స్టాఫర్ పి.మహేందర్‌కుమార్, సాక్షి ఏసీఎం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్‌రెడ్డి, సాక్షి సిబ్బంది పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, వంగూరి వెంకటేష్‌లు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు.

# తలసేమియా వ్యాధిని అరికట్టండి..

భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా మే 9 (అక్షరంన్యూస్)

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారి ఆధ్వర్యంలో నేడు తలసేమియా వ్యాధి రక్త హీనతతో బాధపడుతున్న పలువురు రోగులకు ఉచితంగా పండ్లు, నూతన దుస్తులు అందించారు.ఈ సందర్భంగా డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి తీవ్రమైన రక్తహీనత పుట్టుకతో జీన్స్ ద్వారా తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమిస్తుందని, సంవత్సరానికి మన దేశంలో 15వేల మంది తలసేమియా రక్తహీనత వ్యాధితో పుట్టుతున్నారని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపతున్న వారికి ప్రతి 21 రోజులకు రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉందని, ప్రజలందరూ రక్తదానంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరినారు. ఈ వ్యాధిని నివారించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, వాచ్చిఎల్సి రక్త పరీక్ష ద్వారా ఈ వ్యాధి నిర్ధారించవచ్చని, ఈ వ్యాదిని నిర్ధారించుటకు కావలిసిన పరికరాలను ఐటిసి బిపిఎల్ పిఎస్ పిడి వారు అందించినారని, వారి సహకారంతో ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ డా"ఎస్.ఎల్.కాంతారావు, డా" ఎ.ఎస్.ఆర్.చంద్ర ప్రసాద్, వి. కామేశ్వరరావు, జి.రాజారెడ్డి, వై. సూర్యనారాయణ, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మెరుపులకు వారం వాయిదా

- మెరుపులకు వారం వాయిదా
- వాయిదా పడ్డ ఐపీఎల్
- భారత్ ఉద్రిక్తతల నేపథ్యంలో నిర్ణయం

- ఇంగ్లండ్‌లో ఐపీఎల్?
- ఇప్పటికే రద్దయిన మ్యాచ్..




బీసీసీఐ బంగారు బాతుకు ఆటంకం ఎదురైంది. ఇండియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ మెగా లీగ్‌ను వారం రోజుల పాటు వాయిదా వేస్తూ బీసీసీఐ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే లీగ్ దశ చివరి స్టేజ్‌కు చేరుకుంది. మరి ఈ నేపథ్యంలో లీగ్ వాయిదాపడటంతో అంతా ఊసురుమన్నారు.

న్యూఢిల్లీ, మే 9: ఐపీఎల్ సీజన్ అర్ధాంతరంగా వాయిదా పడింది. ఇప్పటికే లీగ్ దశ చివరికి రాగా.. భారత్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో లీగ్‌ను బీసీసీఐ వాయిదా వేసింది. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ తెలిపింది. విదేశీ ఆటగాళ్లను ప్రత్యేక చార్టెడ్ ఫ్లైట్లలో స్వదేశాలకు పంపేందుకు బీసీసీఐ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని బీసీసీఐ భావించినా కానీ అలా కుదరలేదు. శుక్రవారం లక్నో మ్యాచ్ జరగాల్సిన నేపథ్యంలో లీగ్‌ను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత సీజన్‌లో ఇంకా 12 లీగ్ మ్యాచ్‌లు మిగిలున్నాయి. ఇక ప్లే ఆఫ్స్‌లో రెండు క్వాలిఫయర్లు, ఓ ఎలిమినేటర్, ఫైనల్ మ్యాచ్ కూడా జరగాల్సి ఉంది. ప్రస్తుతం గుజరాత్ (16) టాప్‌లో ఉండగా.. తర్వాత బెంగళూరు, పంజాబ్, ముంబై ఉన్నాయి.


### ఇంగ్లండ్‌లో ఐపీఎల్?

మిగిలి ఉన్న ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించేందుకు ఇంగ్లండ్ సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై ఇప్పటికే బీసీసీఐని సంప్రదించినట్టు సమాచారం. మరి బీసీసీఐ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో త్వరలో తెలియనుంది. లీగ్‌ను ఇంగ్లండ్‌లో నిర్వహిస్తారా లేదా ఇండియాలోనే మ్యాచ్లు ఉంటాయా అనేది వేచి చూడాలి. మరోపక్క ఐపీఎల్ మ్యాచ్‌లకు టికెట్లు కొన్నవారికి రీఫండ్ అందిస్తున్నట్టు టాక్.

# అట్లీ-బన్నీ మూవీలో మరో కొత్త పేరు

శ్రీనిధిశెట్టి హీరోయిన్ అంటూ వార్తలు



తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ 22వ చిత్రం లాక్ అయిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని, భారీ బడ్జెట్‌తో హై వీఎఫ్ఎక్స్ టెక్నాలజీని వాడుకుంటూ ఊహించని విధంగా తెరకెక్కించబోతున్నారు. అయితే ఇలాంటి సినిమాలో హీరోయిన్‌ని సెలక్ట్ చేయడం అంటే ఛాలెంజింగ్ అనే చెప్పాలి. అందుకే ఇప్పటి వరకు ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి రాగా. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ అందరూ ఎక్కువగా సామ్‌కే ఓటేశారు కానీ. తన 'శుభం' మూవీ ప్రమోషన్స్ దీని పై క్లారిటీ ఇచ్చింది. తాజాగా కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో అల్లు అర్జుకి మెయిన్ లీడ్ గా ఈ భామనే తీసుకుంటు న్నారనే కొత్త వార్తలు వెలుగులోకి వచ్చాయి. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు- కోలీవుడ్ టాక్. ఇక రీసెంట్ గా 'హిట్ 3'లో ఈ అమ్మడు యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా, గ్లామర్ పరంగా కూడా బాగానే ఆకట్టుకుంది. మరి బన్నీ మూవీలో ఈ శ్రీనిధి శెట్టి.. ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.

### ఐపీఎల్‌లో వేగవంతమైన హాఫ్ సెంచరీలు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్ రొమారియో షెపర్డ్ చిన్నస్వామి స్టేడియంలో ఇటీవల చెన్నైతో జరిగిన మ్యాచ్?లో విధ్వంసం సృష్టించాడు. డెత్ ఓవర్లలో బ్యాటింగ్?కు వచ్చిన షెపర్డ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. తన విధ్వంసకర బ్యాటింగ్?తో చిన్నస్వామి స్టేడియాన్ని ఉర్రూతలూగించాడు. దీంతో ఆర్సీబీ ఆఖరి రెండు ఓవర్లలో ఏకంగా 54 పరుగులు స్కోర్ చేసింది. షెపర్డ్? బ్యాటింగ్? చేసిన 19వ ఓవర్లో 4 సిక్స్?లు, 2 ఫోర్లతో ఏకంగా 33 పరుగులు రాగా, 20వ ఓవర్లో 21 పరుగులు బాదాడు. ఈ క్రమంలో 14 బంతుల్లోనే షెపర్డ్? అర్ధ శతకం పూర్తి చేశాడు. ఈ సీజన్?లో ఇదే ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ కావడం విశేషం. అయితే ఓవరాల్?గా ఐపీఎల్?లో ఇది రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ. ఇక 2023 ఐపీఎల్?లో పూరన్ 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ సీజన్?లో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్?లో పూరన్ ఈ ఘనత అందుకున్నాడు. ఈ ఇన్నింగ్స్?లో పూరన్ 19 బంతుల్లోనే 62 పరుగులు చేశాడు. ఇందులో 7 సిక్స్?లు, 4 ఫోర్లు ఉన్నాయిఢిల్లీ యంగ్ స్టర్ ఫ్రేజర్ 2024 సీజన్?లో 15 బంతుల్లో అర్ధ శతకం మార్క్ అందుకున్నాడు. సన్?రైజర్స్?పై అతడు ఈ ఘతన సాధించాడు. ఈ ఇన్నింగ్స్?లో ఫ్రేజర్ 18 బంతుల్లో 65 పరుగులు నమోదు చేశాడుకోల్?కతా స్టార్ ఓపెనర్ నరైన్ తన పేరిట ఈ అరుదైన రికార్డ్ లిఖించుకున్నాడు. 2017 ఐపీఎల్?లో ఆర్సీబీపై నరైన్ 15 బంతుల్లో 50 పరుగులు చేశాడు. ఇక 2014లో మాజీ ప్లేయర్ యూసుఫ్ పఠాన్ కూడా 15 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. పఠాన్ సన్?రైజర్స్?పై ఈ ఘనత సాధించాడు. 2018లో పంజాబ్?కు ఆడిన రాహుల్ కెరీర్?లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. రాహుల్ దిల్లీపై 14 బంతుల్లోనే ఈ ఫీట్ సాధించాడు. 2022 ఐపీఎల్?లో స్టార్ బౌలర్ కమిన్స్? 14 బంతుల్లో 50 పరుగులు చేశాడు. ఆ సీజన్?లో కోల్?కతాకు ప్రాతినిధ్యం వహించిన కమిన్స్‌ముంబయి పై ఈ ఘనత అందుకున్నాడు.

# మావారికి నేను హీరోయిన్ అని తెలీదు

**అసలు విషయం చెప్పిన నటి అమలాపాల్**



కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రపోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది.ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రిగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్యపోయాడు' అంటూ చెప్పుకొచ్చింది అమలాపాల్.

# ఆరోగ్య కేంద్రం ప్రజలకు పూర్తి భరోసా ఇవ్వాలి..





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వైద్యానికి అత్యంత ప్రాధాన్యత...
- తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణలో వైద్య సిబ్బంది కృషి అవసరం...
- కల్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిట్ హెల్త్ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 9 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం కల్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హోమియో వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఎక్స్ రే, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల స్టాక్, వివిధ రకాల ఔషధ వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలోని క్యాజువాటీ లో నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి కలెక్టర్ ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, రోగులతో సేవాభావంతో మెలుగుతూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను నిల్వ ఉంచుకోవాలన్నారు. డాక్టర్లు, వైద్య కేంద్రం అభివృద్ధి కోసం అవసరమైన వనరులు, కావాలసిన సిబ్బంది భర్తీ, మెడికల్ ఎక్విప్‌మెంట్ మౌళిక సదుపాయాల పెంపుదలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు.

సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం, సాధారణ ప్రసవాలపై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని, విధిగా మందులను అందించాలని, దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్, విటమిన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ లో వైద్య సిబ్బంది కృషి చాలా అవసరమని కలెక్టర్ అన్నారు.

ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు.

ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ప్రతి మందుల వివరాలను తెలిసేలాగా బోర్డు పై వివరాలను నమోదు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు రమేశ్, నవ్యకాంత్, కల్లూరు మండల తహసీల్దార్ పి. సాంబశివుడు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.





# యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఆకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలి..
- రైతులకు ఎటువంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి...
- మార్కెట్ డిమాండ్ అనుగుణంగా పంట సాగు చేస్తేనే రైతులకు మేలు..
- పెనుబల్లి మండలం లో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/పెనుబల్లి మే 9 (అక్షరంన్యూస్)

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోళ్లు పూర్తిచేయాలని, ధాన్యంలో తాలు లేకుండా, తేమ శాతం రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం వెంటనే మిల్లులకి తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండలంలో పర్యటించారు. మండాలపాడు గ్రామంలో గులాబీ గ్రామ సమైక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిష్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యం తీసుకువచ్చారని అడిగారు. ఎచ్ఎంటి 1630 రకం వడ్లు తీసుకువచ్చామని చెప్పుతూ రైతులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాతావరణం చూస్తే ఎప్పుడు ఆకాల వర్షం వస్తే చేతికి వచ్చిన పంట నష్టపోతామని కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు కోరారు. ఇప్పటివరకు ఎంత శాతం ధాన్యం వచ్చిందో, ఎంత మొత్తాన్ని మిల్లులకు పంపించారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఒక్కో లారీలో ఎన్ని ధాన్య బస్తాలు ఉన్నాయి అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలని, ధాన్యం నిల్వలు సమయానికి మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో నిల్వల పరిస్థితిని ప్రతిదినం సమీక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా భద్రంగా నిల్వ ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రైతులకు అవరోధాలు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలో ధాన్యం నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.రైతులు వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ పంటలో ఎటువంటి లేబర్ ఖర్చు ఉండదని, వాతావరణ సమస్యలు ఉండవని, ఎకరానికి లక్ష కంటే అధికంగా ఆదాయం వస్తుందని, దీనిపై అధికారులతో అవగాహన సమావేశం నిర్వహిస్తామని రైతులు పాల్గొని ఆయిల్ పామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ అనుగుణంగా పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్బైడ్ రహిత మామిడి పండిస్తే డిమాండ్ ఉందని గమనించి, రైతు ఆ దిశగా సాగు చేస్తే త్వరగా మంచి విలువతో అమ్ముకోవచ్చని అన్నారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, పెనుబల్లి తహసీల్దారు గంటా ప్రతాప్, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

**థగ్‌లైఫ్ ఆడియో రిలీజ్ ప్రోగ్రామ్ రద్దు**



కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్' భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో సిద్ధమవుతోంది. జూన్‌లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ నెలలో భారీస్థాయిలో ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని టీమ్ భావించింది. ఈవెంట్ కోసం మే 16న ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. కానీ, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న టీమ్ ఆడియో రిలీజ్‌ను క్యాన్సిల్ చేసింది. త్వరలోనే కొత్త ఆడియో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపింది. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల రీత్యా మే 16న జరగనున్న 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్‌ను వాయిదా వేయాలని మేము భావిస్తున్నాం. మన మాతృభూమి పరిరక్షణలో సైనికులు ఎంతగానో పోరాడుతోన్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని నమ్ముతున్నాం. సైనికులకు మా మద్దతు తెలియ జేస్తున్నాం. దేశ పౌరులుగా ఇది మా బాధ్యతని కమల్‌హాసన్ ప్రకటన విడుదల చేశారు. ఈవెంట్‌కు సంబంధించి కొత్త డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ – మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు–కున్నాయి. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.

## లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల



కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ– పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే –టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్ట్స్ ఫిల్మ్‌లో కమిటైనట్లు– తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు– టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ఫ్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు– టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ఫ్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..

- **ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం..**
- **రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 9( అక్షరంన్యూస్)

హైదరాబాద్: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు.

వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాడు నాంపల్లి లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజనికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు.

విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫీక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్డ్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000/–తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000/– ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000/–ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000/–లు ఆర్థిక సహాయం అందించండం జరిగిందన్నారు.ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు.

ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# 4 నెలల్లో యాతాలకుంట టన్నెల్ పూర్తి చేయాలి....





- **రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,**
- **చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**
- **5 నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సీతారామ ద్వారా సాగునీరు సరఫరా..**
- **యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల.**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ సత్తుపల్లి/ మే 9 (అక్షరంన్యూస్)

సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శుక్రవారం సత్తుపల్లి మండలం యాతాలకుంటలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి. పాటిల్ లు, అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ, మట్టా రాగమయి లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేసుకొని రాబోయే వానాకాలం దుమ్ముగూడెం ఆనకట్టకు గోదావరి నీరు రాగానే వైరా ప్రాజెక్టుకు, పినపాక నియోజకవర్గం తుమ్మలపల్లి వద్ద మారేడుపాక ఎత్తిపోతల పథకం ప్రారంభించి 25 వేల ఎకరాల ఆయకట్టు, కొత్తగూడెం నియోజకవర్గంలో యూటిలు ఏర్పాటు చేసుకొని అన్ని చెరువులకు నీళ్ళు వదిలేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు.

సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ 1.8 కిలోమీటర్లకు గాను 1.2 కిలో మీటర్లు పూర్తయిందని, పెండింగ్ ఉన్న 600 మీటర్ల పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని, అవసరమైతే మరో నిచ్చెన పెట్టుకోవాలని, అప్పటి లోపు అవసరమైన అక్వాడెట్ లు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు.

వానాకాలం పం సమయంలో గోదావరి జలాలు రైతులకు ఉపయోగపడాలని, ప్రభుత్వం రాజీవ్ కెనాల్, యాతాలకుంటపై చేసిన ఖర్చు సద్వినియోగం కావాలని అన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు సస్యశ్యామలం కావాలనే ఆకాంక్షతో ఈ ప్రాజెక్టు చేపట్టామని, దీనిని పూర్తి చేయాలని అన్నారు.

సత్తుపల్లి, పినపాక, మధిర, వైరా, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సాగునీరు అందాలని అన్నారు. వైరా ప్రాజెక్టు క్రింద లక్ష 30 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. నాగార్జునసాగర్ నీళ్లు రాకపోయినా రైతులకు ఇక ఇబ్బంది ఉండదని అన్నారు.సీతారామ ప్రధాన కాలువ శుభ్రం చేయాలని, నీరు వదిలితే త్వరగా వైరా ప్రాజెక్టులోకి నీళ్లు వెళ్లేలా చూసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు వచ్చిన కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవాలని అన్నారు. ప్రతి సమస్య వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అటవీ అభ్యంతరాలు, భూసేకరణ, లీగల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎస్ఇ ఎస్. శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609